17
# సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
బుధవారం | 10 జనవరి 2024 | పేజీలు 8

## నీతి నిజాయితీకి మరో రూపమే మంత్రి నారాయణస్వామి
### - అన్నూరు సర్పంచి సుందర్ రాజ్ ఆదాం

**కార్వేటినగరం( మేజర్ న్యూస్)**



నీతి నిజాయితీకి మరో రూపమే మంత్రి నారాయణస్వామి అన్నూరు సర్పంచి సుందర్ రాజ్ ఆదాం అన్నారు. పంచాయతీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి నాయకుడిగా తయారైనటువంటి నారాయణస్వామి గురించి గతంలో 500 రూపాయల నుండి లక్షల రూపాయల వరకు కార్యకర్తల దగ్గర నుండి అధికారుల వరకు లంచాలు తీసుకుని ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి వారసుడిగా అతని కోసం కొంతమంది వ్యక్తిగత ప్రయోజనాలతో రాజేష్ అనే వ్యక్తిని గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో నారాయణస్వామి పోటీగా తీసుకురావడం అనేది నియోజకవర్గ ప్రజలందరూ కూడా వ్యతిరేకిస్తున్నప్పటికీ స్వలాభం కోసం తన అభ్యున్నతికే పాటుపడిన నారాయణస్వామి మీద బురద జల్లుతూ ఎక్కడో అంధకారంలో ఉన్న జ్ఞానేంద్ర రెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి తీసి ఇచ్చిన వ్యక్తి మా నారాయణస్వామి జ్ఞానేంద్ర రెడ్డి మరదలికి ఎంపీపీ పదవిని కట్టబెట్టిన వ్యక్తి మా పాలసముద్రం ఎంపీపీ భర్త శివ ప్రకాష్ రాజు కూడా ఇలాంటి దుర్మార్గుల జతలో కలవడం అనేది మంచి పరిణామం అయితే కాదు అదే విధంగా గతంలో మిగతా 2 లో

### టిడిపి తో కలిసి గెలుపు కోసం
## పని చేయాలి
### - రాజారెడ్డి ద్వారా జనసేన కేడర్ కు దిశా నిర్దేశం చేసిన పవన్ కళ్యాణ్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ క్యాడర్‌తో కలిసి గెలుపు కోసం జనసేన పార్టీ క్యాడర్ అంతా పనిచేయాలని జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డికి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. తిరుపతి నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు గురించి పవన్ మిగతా 2 లో

### మాజీ సీఎం చంద్రబాబుకు తుడా ఛైర్మెన్
## బహిరంగ లేఖ
### లక్ష దొంగ ఓట్లు ఉన్నాయని నిరూపిస్తే నామినేషన్ కూడా వేయను

**తిరుపతి రూరల్ మేజర్ న్యూస్**

మాజీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి ఇచ్చిన తప్పుడు పిర్యాదుపై చంద్రగిరి వైఎస్ఆర్‌సీపీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చంద్రగిరి నియోజకవర్గంలో లక్ష ఓట్ల నమోదు చేశారనే తప్పుడు ఆరోపణలు చేయడం మీ వయసుకు తగదని మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు హితవుపలికారు. చంద్రగిరి నియోజకవర్గంలో 1 లక్ష దొంగ ఓట్లు చేర్పించినట్లు నిరూపిస్తే.. నామినేషన్ కూడా వేయనని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం తిరుచానూరు రోడ్డులోని ఓ ప్రైవేట్ హొటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడుకు బహిరంగ లేఖను పంపినట్లు తెలిపారు. పెద్దలైన



చంద్రబాబు తాతకు మీ మనవడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నమస్కరించి వ్రాయునది.. అంటూ రాసిన ఆ లేఖను మీడియా సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రదర్శించారు.

**మీడియా సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగం.. ఆయన మాటల్లోనే..**

పెద్దలైన చంద్రబాబు తాత మీరు, మా తాత ఇద్దరు కలిసి చదువుకున్నారు, కావున మీరు నాకు తాత లాంటి వారు, నా వయసు 25 సంవత్సరాలు, చంద్రబాబు తాత మీరు రాజకీయాల్లోకి వచ్చి 45 ఏళ్ళయింది, మీరు రాజకీయాల్లోకి వచ్చిన మిగతా 2 లో

### జీతాలైనా పెంచండి...
## జైల్లోనైనా పెట్టండి
### శ్రీకాళహస్తిలో కదం తొక్కిన అంగన్వాడీలు




**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ తీరుకు వ్యతిరేకంగా అంగన్వాడీలు కదం తొక్కారు. గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా జగన్ సర్కారు నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో మంగళవారం జైలుభరో నిర్వహించారు. 'జీతాలైనా పెంచండి.. జైల్లోనైనా పెట్టండి' అంటూ రోడ్డెక్కి నినాదాలు చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు అనుబంధ సంఘాల అంగన్వాడి నాయకులు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గత 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో అంగన్వాడీ సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మంగళవారం జైలుభరో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఐసిడిఎస్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా అంగన్వాడీలు నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద అంగన్వాడీల నినాదాలతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో టూ టౌన్ పోలీసులు అంగన్వాడీలను అరెస్టు చేశారు. తదనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ప్రభుత్వం దిగొచ్చేవరకు పోరాటం ఆగదని అంగన్వాడీలు స్పష్టం చేశారు. సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, రాజా, వెలివేంద్రం, మనోహర్, పుష్ప, సౌజన్య, ఐఎఫ్టీయూ నాయకులు స్వర్ణ, సక్కుభాయమ్మ, ఏఐటిసి నాయకులు మురళి, మణి, గోపి,మోహన్ రెడ్డి, కార్తీక్, లాజర్, సెల్వ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి పట్టణ మాడా వీధులందు అయోధ్య శ్రీరామచంద్రుని
## అక్షింతలు ఘనంగా పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం నెహ్రూ వీధిలోని శ్రీరామ మందిరంలొ అయోధ్య శ్రీరామచంద్రుని అక్షింతలను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సూచనలు మేరకు మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనందకుమార్ నేతృత్వంలో రామ మందిరంలో పూజలు నిర్వహించి తదుపరి నాలుగు మాడవీధులందు ఊరేగింపుగా వెళుతూ నాలుగు మాడ వీధుల్లో కోలా ఆనంద్ నేతృత్వంలో పుర ప్రజలకు అక్షంతలను ప్రతి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోలా ఆనంద కుమార్ మాట్లాడుతూ శ్రీ సీతారాముల వారి కృపవలన శ్రీ కాళహస్తి నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉండాలని, శ్రీ రామ రాజ్యంగా శ్రీకాళహస్తి మిగతా 2 లో

### ఎక్స్‌ప్రెస్ హై వే 2 వ దశ భూ సేకరణ లో భాగంగా
## రైతులకు న్యాయం చేస్తాం
### - జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీనివాసులు



**పలమనేరు మేజర్ న్యూస్**

చెన్నై- బెంగళూరు ఎక్స్ ప్రెస్ హై వే 2 వ దశ పనులకు సంబంధించి భూ సేకరణలో భాగంగా రైతులకు న్యాయం చేయడం జరుగు తుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చెన్నై - బెంగళూరు ఎక్స్ ప్రెస్ హైవే 2 వ దశ పనులకు సంబంధించి భూ సేకరణ లో భాగంగా భూమి కోల్పోతున్న రైతులతో మరియు మిగతా 2 లో

### నేటి నుండి
## "ఆడుదాం ఆంధ్ర"
### మున్సిపల్ మండల స్థాయి పోటీలు
- నగరపాలక కార్యాలయంలో ఘనంగా "ఆడుదాం ఆంధ్ర" ర్యాలీ
- కమీషనర్ డా. జె అరుణ

2 లో

## దొంగ ఓట్లకు కేరాఫ్ గా తిరుపతి
### దొంగ ఓట్లకు కేరాఫ్ గా తిరుపతి - మీరు అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు వేలాది దొంగ ఓట్లు నమోదు చేశారు..?
### తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడండి - కార్పొరేటర్ ఆర్. సీ మునికృష్ణ

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి నియోజకవర్గంలో వైసిపి నాయకులు వేలాది దొంగ ఓట్లను నమోదు చేసి తిరుపతిని కేరాఫ్ గా మార్చేశారని తిరుపతి నగరపాలక కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ ఆరోపించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 2 లో



# నీతి నిజాయితీకి మరో రూపమే మంత్రి నారాయణస్వామి

ఎంపీటీసీగా సర్పంచిగా నారాయణస్వామి ఆశీస్సులతో అడుగుపెట్టిన ధనంజయ రెడ్డి అనేక కాంట్రాక్ట్ పనులు చేసుకుంటూ క్వారీలు వ్యాపారం చేసుకుంటూ పేదలకు చెందాల్సిన డీకేటి భూములను సుమారు 50 ఎకరాలపైగా ఆక్రమించుకుని ఈరోజు నారాయణస్వామి వ్యతిరేకంగా పనిచేయడం అనేది చాలా దుర్మార్గము బండి జగదీశ్ రెడ్డికి రాజకీయ బిక్ష పెట్టింది నారాయణస్వామి, తండ్రి లాంటి వ్యక్తి ని ద్రోహం చేయాలని అనుకోవడం అనేది చాలా దుర్మార్గపు ఆలోచన.బండి జగదీశ్ రెడ్డి భార్య ఎంపీటీసీ అయిందంటే ఎమ్మెల్యే మంత్రి ఆశీస్సులే కదా. ఇంత మందికి ఇన్ని రకాలుగా రాజకీయంగా ,ఆర్థికంగా, సామాజికంగా న్యాయం చేసినటువంటి మహనీయుడు అతని మీద పని కట్టుకొని ఇలా దుర్మార్గపాలోచనలతో నీచపు రాజకీయాలు చేస్తూ ఇలా దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు మీకు పుట్టగతులు ఉండవు .ఈరోజు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం అంటేనే నారాయణస్వామి నారాయణస్వామి అంటేనే గంగాధర్ నెల్లూరు నియోజక వర్గ ఎందుకంటే గత 100 సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం ఐదు సంవత్సరాలలో ప్రతి మండలంలోనూ జరిగింది .కాదని ఏ ఒక్కరు నిరూపించిన నా సర్పంచ్ పదవికి రాజీనామా చేయడానికి నేను సిద్ధం మీలో ఎవడైనా సిద్ధమైతే రండి చూద్దాం ఓ పది ఇరవై మంది కలిసి ఇలా అడ్డమైన వ్యాఖ్యలు చేసినంత మాత్రాన నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ప్రజలనుండి వీడలేరు.

## టిడిపి తో కలసి గెలుపు కోసం పని చేయాలి

కళ్యాణ్ కు రాజారెడ్డి సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఈ మూడు నెలల కాలంలో టిడిపి తో కలిసి జనసేన పార్టీ కేడర్ చేయాల్సిన విధి విధానాలను రాజారెడ్డికి సూచించారు.

## మాజీ సీఎం చంద్రబాబుకు తుడా ఛైర్మెన్ బహిరంగ లేఖ

20 ఏళ్ళకు నేను పుట్టాను. ఈ రోజు చంద్రబాబు తాత మీరు పెట్టిన ప్రెస్మీట్. ఎన్నికల కమీషన్కు చేసిన ఫిర్యాదు చూసి ఆశ్చర్యపోయాను. ఇంత అపార అనుభవం ఉన్న రాజకీయ నాయకుడైన మీరు కనీసం నిజానిజాలు తెలుసుకోకుండా, ఈ రోజు ఎన్నికల కమీషన్కు చంద్రగిరిలో లక్ష దొంగ ఓట్లు నమోదు చేశారని ఫిర్యాదు చేయడం, ప్రెస్ మీట్ పెట్టి అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధాకరం. ఇంత అపార రాజకీయ అనుభవమున్న రాజకీయ నాయకుడైన మీరు వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతారని నేను నా కలలో కూడా ఊహించలేదు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు తాత మీరు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రగిరిలో మొత్తం ఓట్లు 2,91,734. ఈ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 3,08,672 మాత్రమే. కేవలం ఈ ఐదు సంవత్సరాలలో పెరిగింది. కేవలం 16 వేలు మాత్రమే. ఈ ఐదు సంవత్సరాలలో చంద్రగిరి నియోజకవర్గంలో సహజంగా కట్టుకునే కొత్త ఇళ్ళే కాకుండా, మా చంద్రగిరి నియోజకవర్గంలోని ఒక్క తిరుపతి రూరల్ మండలంలోనే ఈ ఐదేళ్ళలో కొత్తగా నిర్మించిన అపార్ట్మెంట్లు

## మొదటి పేజీ తరువాయి

మొత్తం 160, అందులో ఉన్న ఫ్లాట్లు 5,200. ఇన్ని కొత్త ఇళ్ళ నిర్మాణం జరిగినప్పుడు 16,000 ఓట్లు కూడా కొత్తగా నమోదు కాకుండా ఎలా ఉంటాయి. ఒక్కసారి ఆలోచించమని చంద్రబాబు తాతను విజ్ఞప్తి చేస్తున్నాను. నిజంగా లక్ష దొంగ ఓట్లు చేరిస్తే 3,91,000 కావాలి కానీ 3,08,672 మాత్రమే ఎందుకుంటాయి చంద్రబాబు తాతా ఒక్కసారి ఆలోచించు. మా తాత వయసున్న మిమ్మల్ని విమర్శించేంత స్థాయి నాది కాదు, కానీ నిజాలు తెలుసుకోకుండా ఏదంటే అది మాట్లాడడం మీ వయసుకు కూడా తగదని మీ మనవడిగా మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మా నియోజకవర్గంలో మా ప్రజలకు ఏ కష్టమొచ్చినా, కరోనా లాంటి పరిస్థితి వచ్చినా, వరదల్లాంటి విపత్తు వచ్చినా, పండుగొచ్చినా, పెండ్లి అయినా, ఏదైనా మేం మా కుటుంబం నిత్యం ప్రజలతోనే ఉన్నాం, ఉంటాం. చంద్రబాబు తాత ఏనాడూ మీరూ లేరు, టీడీపీ నాయకులు అంతకన్నా లేరు. ఆ విషయం మా నియోజకవర్గంలో ఏ చిన్నపిల్లవాడిని అడిగినా, చివరకు టీడీపీ సానుభూతిపరులను అడిగినా చెబుతారు. ఆ విషయం తమరికి కూడా తెలుసు. అంతేకాకుండా మా నాయకుడు జగనన్న చరిత్రలో నిలిచిపోయేలా మా ప్రజలకు అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధి మాకు అండగా ఉన్నప్పుడు, మాకు దొంగ ఓట్లతో గెలవాల్సిన ఖర్మ ఇప్పుడూ అవసరం లేదు. భవిష్యత్ లో కూడా అవసరం ఉండదని చంద్రబాబు తాతకు గౌరవంగా, గర్వంగా తెలియజేస్తున్నాను.

## ఎక్స్ప్రెస్ హై వే 2 వ దశ భూ సేకరణ లో భాగంగా రైతులకు న్యాయం చేస్తాం

పలమనేరు ఆర్ డి ఓ, పలమనేరు, బైరెడ్డి పల్లి, వి. కోట, బంగారుపాళెం తహశీల్దార్ లతో అవార్డ్ పాస్ చేసే అంశం పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎక్స్ ప్రెస్ హైవే 2 వ దశ పనులు చేపట్టేందుకు అవార్డ్ పాస్ చేసే విషయం లో కోర్టులలో భూ తగాదాలలో ఉన్న భూములు, ఇప్పటి వరకు నష్టపరిహారం జమ కాని రైతులతో సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల పై సంబంధిత తహశీల్దార్ లతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. భూమి కోల్పోయిన రైతులలో ఇంకనూ మిగులు భూమి ఉన్న పొలాలకు దారి ని చూపాలని పలువురు రైతులు ఇంచార్జ్ కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా ఈ సమస్య పరిష్కరించేందుకు రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశం లో పలమనేరు ఆర్ డి ఓ మనోజ్ కుమార్ రెడ్డి, పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట, బంగారుపాళెం తహశీల్దార్ లు కుప్పుస్వామి, కుమారస్వామి, చిట్టిబాబు, అనిల్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లకు కేరాఫ్ గా తిరుపతి

సమావేశంలో కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ తో పాటు టిడిపి నగర్ మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్సి మునికృష్ణ మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో తిరుపతిలో జరిగిన ఏ ఎన్నికలైనా ఎలా జరిగాయో అందరికీ తెలుసు అన్నారు. పార్లమెంటు ఉప ఎన్నికల లో పుంగనూరు, మదనపల్లి చిత్తూరు ప్రాంతాల నుండి దొంగ ఓట్లను తీసుకువచ్చి వేయించుకొని గెలిచారన్నారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి లకు తిరుపతి నియోజకవర్గ ఓటర్ల మీద నమ్మకం లేకనే బయట నుంచి దొంగ ఓటర్లను పిలిపించుకున్నారని ఆరోపించారు. గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినప్పటికీ వారికి ఓటర్లు తగిన బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డిలను అడుగుతున్నా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఎందుకు దొంగ ఓట్లను నమోదు చేశారని ప్రశ్నించారు. తిరుపతి నియోజకవర్గంలో మృతి చెందిన వారి ఓట్లను, ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి ఓట్లను, డోర్ లాకింగ్ ఓట్లను ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ ఎన్నికలు, తిరుపతి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఎన్నికలలో జరిగిన అక్రమాలు ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. అధికార వైసీపీ నాయకులు తిరుపతిలో వేల కొలది దొంగ ఓట్లను నమోదు చేశారని పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గంలోనే హోటల్ అంతా ఎటువంటి ప్రలోభాగాలకు గురికాకుండా స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటే టిడిపిదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. తిరుపతిలోని అధికార పార్టీ కార్పొరేటర్ల మీద ప్రజలకు విసుకు అసహ్యం చిదరింపు కలుగుతోందన్నారు. తిరుపతిలో రోజురోజుకు భూ కబ్జాలు దౌర్జన్యాలు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికలలో అధికార వైసిపి పార్టీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మేడికుర్తి విశ్వనాథ్, రాజారామ్ గంజి సుధాకర్ రెడ్డి నాగ ప్రతాప్ పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి పట్టణ మాడా వీధులందు అయోధ్య శ్రీరామచంద్రుని

## అక్షింతలు ఘనంగా పంపిణీ

నియోజకవర్గం వెలుగొందాలని కోరుకుంటూ ఆ శ్రీరాముడి ఆశీర్వాదాలు శ్రీకాళహస్తి పుర ప్రజలకు ప్రతి ఒక్కరికి ఉండాలని, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో పట్టణ ప్రజలందరూ ఉండాలని ఆ దేవదేవుని ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని ఈ సందర్భంగా కోలా ఆనంద్ తెలిపారు. శ్రీరాముడి ఆశీర్వాదంతో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మన ఇంటిలోని పూజా మందిరంలో ఉంచి జనవరి 22వ తారీఖు వరకు పూజించి, వాటిని ఆ రోజున మనము శిరస్సు నందు చల్లుకుని ఆశీర్వాదంగా తీసుకోవాలని మరియు తమ తమ ఇంటి దగ్గర ప్రమిదలతో దీపాలు వెలిగించి, ప్రజలందరు దీపాలు పండుగ వాతావరణం నెలకొందలాని ఈ సందర్భంగా కోలానంద కుమార్ కోరడమైనది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనందకుమార్, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, నియోజకవర్గ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చా సభ్యులు ఎస్వీ రమణ, అమ్మపాలెం రమణారెడ్డి, కండ్రిగ ఉమా, పగడాల ప్రతాప్, మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, తిరువీధుల రాజా, చందు రాయల్, శ్రీమతి ఉమా సింగ్, మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, కుప్పు ప్రసాద్, దామోదరం, వల్లమ్మ, జి. వి. అమర్నాథ్, గునకల వెంకటసుబ్బయ్య, శ్రీధర్, రమేష నాయుడు, యుగంధర్, బాలాజీ, స్వర్ణ మూర్తి, మంగి రెడ్డి, ఉప్పు కృష్ణయ్య, మోదుగుల నాగరాజు, బాల గురవయ్య యాదవ్, గురజాల మణి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి "ఆడుదాం ఆంధ్ర" మున్సిపల్ మండల స్థాయి పోటీలు

- నగరపాలక కార్యాలయంలో ఘనంగా "ఆడుదాం ఆంధ్ర" ర్యాలీ

- కమీషనర్ డా. జె అరుణ

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్న్యూస్:** వార్డు స్థాయిలో విజయవంతంగా జరిగిన "ఆడుదాం ఆంధ్ర" పోటీల్లో గెలుపొందిన వారితో మండల, మున్సిపల్ స్థాయి పోటీలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నట్లు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు.



"ఆడుదాం ఆంధ్ర" మండల, మున్సిపల్ స్థాయి పోటీలను విజయవంతం చేయడంలో భాగంగా మంగళవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ర్యాలీని కమిషనర్ డా. జె అరుణ, చిత్తూరు ఆర్డీవో చిన్నయ్య, సుధాకర్ రెడ్డి లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు స్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయని, ఈ పోటీల్లో గెలుపొందిన వారితో మున్సిపల్ మండల స్థాయి పోటీలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. క్రీడల నిర్వహణకు సంబంధించి మైదానాలను సిద్ధం చేశామని, అన్ని క్రీడా జట్లు సిద్ధంగా ఉన్నాయన్నారు. క్రీడల విశిష్టతను తెలియజేస్తూ ప్రజలను భాగస్వామ్యం చేయడం కోసం ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వివరించారు. "ఆదాదం ఆంధ్ర" క్రీడల్లో ఔత్సాహిక ప్రజలు, యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, ఎంఈవో-2 మోహన్, పీడీలు, మహిళలు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో ప్రముఖులు

**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ మండలి సలహాదారులు ఐ. తిరుపాల్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ కె.శ్రీనివాసులు రెడ్డి, ఐ.పి.ఎస్, డిజి లు వంటి ప్రముఖులు కుటుంబ సమేతంగా వేరు వేరు గా మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఎస్వీ కృష్ణా రెడ్డి, సూపర్ డెంట్ , వాసు, కోదండపాణి, అర్చకులు, వేదపండి తులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల తహశీల్దార్ పి.సుశీల, టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్, చిత్తూరు జిల్లా వ్యవసాయ శాఖ అధికార్లు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నేరస్తుడికి 6 నెలల జైలు శిక్ష

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ :** దొంగతనం కేసులో ఓ నేరస్తుడికి తిరుపతి కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ సందర్భంగా మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ 2018లో తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో భాస్కర్ నాయుడు అనే ఒక విశ్రాంత పోలీస్ అధికారి ఇంట్లో రాత్రిపూట చోరీ జరిగింది. ఓ వ్యక్తి అక్రమంగా ప్రవేశించి దొంగతనం జరిగినట్లు అందిన ఫిర్యాదు మేరకు ఐపీసీ 457, 380 గా కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో తమిళనాడు రాష్ట్రం, తిరువూరు జిల్లాకు చెందిన నిందితుడు చెన్నై కుమార్ ను అరెస్టు చేసి, కోర్టులో చార్జ్ షీటు ను తిరుచానూరు పోలీసులు దాఖలు చేశారు. కోర్టులో కేసు విచారణ సందర్భంగా నేరం నిరూపణ అవడంతో కేసు పూర్వపరాలను, సాక్ష్యాధారాలను పరిశీలించిన తిరుపతి ఏ.జె.సి.జె. కోర్టు జడ్జి నిందితుడికి ఆరు నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు. ఈ కేసులో దొంగను గుర్తించి నేరంను నిరూపించడంలో విశేష కృషి చేసిన తిరుచానూరు సిఐ శివ ప్రసాద్ రెడ్డి, దర్యాప్తు అధికారులు సుబ్రహ్మణ్యం రెడ్డి (ప్రస్తుత తిరుపతి రూరల్ సీఐ), రాజశేఖర్(ప్రస్తుత సెబ్ సీఐ), రామాంజనేయులు (అప్పటి ఎస్సై), కోర్ట్ కానిస్టేబుల్ సుమన్ ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి అభినందించి, మిగిలిన కేసులలో కూడా ఇదేవిధంగా నేర నిరూపణ చేసి నేరస్తులను శిక్షించేలాగా పాటుపడాలన్నారు.

## చీపురుకు ఓటేసి మార్పును కొడదాం

: ఆప్ జిల్లా అధ్యక్షులు నగేష్ పిలుపు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** మార్పు కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ చీపురు గుర్తుకు ఓటు వెయ్యాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ పిలుపునిచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ చేపట్టిన సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర మంగళవారం 13వ రోజు నగర పరిధిలోని 11, 12 వార్డులలో పాత తిరుచానూరు రోడ్డు, కెనడీ నగర్, ఎయిర్ బైపాస్ రోడ్, ఎస్. టి. వి నగర్ వంటి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమనికి జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ పాల్గొని పార్టీ సిద్ధాంతాల్ని తెలియపరుస్తూ కరపత్రాలని పంచుతూ పార్టీ సభ్యత్వ నమోదులను చేపట్టారు. అలాగే ఢిల్లీ పంజాబ్ లలో ఆదర్శ పాలన చేస్తున్న ఆదర్శనేత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం గురించి ప్రజలకు వివరించారు. జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో చీపురు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మార్పు కోరుకుంటున్న ప్రతి ఒక్కరూ ఆమ్ ఆద్మీ పార్టీతో చేతులు కలపాలని అలాగే ఆసక్తి కలిగిన వారు నాయకత్వ బాధ్యతలూ చేపట్టాలని కోరారు. రాయలసీమ బిసి విద్యార్థి జేఏసీ నాయకులు ఉత్తరాది విజయ్, విద్యార్థి నాయకులు అంజి, యువజన నాయకులు మనోజ్, సాయి, హరీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం
# అంగన్వాడీ కార్యకర్తలు జైలుబరో



**సత్యవేడు, మేజర్ న్యూస్:** తమ సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఉధృతంగా మారుతుంది. అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుండడంతో ఆందోళన తీవ్ర రూపం దాలుస్తోంది. ఇందులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగనవాడి కార్యకర్తల సమ్మె మంగళవారంతో 29వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంగన్వాడి కార్యకర్తలు జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే సిఐటియు డివిజన్ సెక్రెటరీ రమేష్ ఆధ్వర్యంలో సత్యవేడు గాంధీ విగ్రహం వద్ద ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం రెండుసార్లు చర్చలు జరిపిన ప్రయోజనం లేకపోయిందన్నారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆయన ఆరోపించారు. వందలాది మంది అంగన్వాడి కార్యకర్తలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. అంగన్వాడి కార్యకర్తలు చాలీచాలని వేతనాలతో వారి బతుకులు నడుస్తున్నట్టు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనాలు ఇవ్వాలంటూ అంగన్వాడి కార్యకర్తలు చేపట్టిన ఆందోళన దాదాపు నెల రోజులు కావస్తున్న ఇంతవరకు సమస్యలు పరిష్కారం కాకపోగా కార్యకర్తల ఆందోళనను అణిచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. ఈ నేపథ్యంలోనే అంగన్వాడి కార్యకర్తలపై ఎస్మా చట్టం ప్రయోగిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందులో విధుల్లో చేరాలంటూ ప్రభుత్వం అల్టిమేట్ ఇచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు ఏ మాత్రం వెనక్కి తగ్గని విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై సానుకూలంగా వ్యవహరించి పరిష్కరించాలన్నారు. లేదంటే దగ్గర్లో ఉన్న ఎన్నికల్లో మహిళ శక్తి ఏంటో చూపిస్తారన్నారు. దాదాపు గంట పాటు అంగన్వాడి కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన కొనసాగించడంతో సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలంకు వచ్చారు. ఆందోళన విరమించాలని పలుమార్లు పోలీసులు కోరిన వినిపించకపోవడంతో రాస్తారోకో నిర్వహిస్తున్న సిఐటియు గౌస్ భాషా, నాయకులను, పలువురు అంగనవాడి కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అయితే సిఐటియు నాయకులకు, పోలీసుల మధ్య పెనుగులాట జరిగింది. అయినా కూడా పోలీసులు అంగన్వాడి కార్యకర్తలను, సిఐటియు నాయకులను పోలీస్ స్టేషన్కు తరలించారు. అనంతరం సొంత కూచికతపై పోలీసులు వారిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మునిరాజు, డివైఎఫ్ఐ మురళి సిఐటియు నాయకులు భాష, అంగన్వాడి కార్యకర్తలు నిర్మల, భువన, సరళ, శాంతి ఝాన్సీ కాంతమ్మ భారతి నాగరాజు మంజుల చందామరి విజయ పార్వతి అనురాధ సుజాత, బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

### అవకాశం ఇవ్వండి..
## అండగా ఉంటాం



**కుప్పం, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భరత్ కు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అన్ని విధాలుగా అండగా ఉంటామని భరత్ సతీమణి దుర్గమ్మ పేర్కొన్నారు. జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుప్పం మండలం వేపూరు మిట్టపల్లి పంచాయతీ పరిధిలో దుర్గమ్మ పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి మహిళలను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి పసుపు కుంకుమతో సారే అందజేశారు.

## అంగన్వాడీల సమ్మెకు టిడిపి మద్దతు



**కుప్పం, మేజర్ న్యూస్:** 29 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు టిడిపి నేతలు మంగళవారం సంఘీభావంగా మద్దతు తెలిపారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపుతోందని.. అంగన్వాడీలను వైసీపీ ప్రభుత్వం విస్మరించినా టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తామని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డా. వెంకటేష్, దలిత నాయకులు కన్నన్, వెంకట రమణ బాబు, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

### సురుటపల్లి ఆలయంలో ఘనంగా త్రయోదశి ప్రదోష పూజలు



**సత్యవేడు, మేజర్న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వరస్వామి ఆలయంలో వైభవ్వేతంగా త్రయోదశి ప్రదోష పూజలు నిర్వహించారు. మంగళవారం త్రయోదశి సందర్భంగా వందలాదిమంది భక్తుల శివనామస్మరణల మధ్య ప్రదోష పూజలు జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి అధ్యక్షతన, కార్యనిర్వణాధికారి కోటి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో శ్రీనందీశ్వరస్వామికి ,శ్రీవాల్మీకేశ్వర స్వామికి ఏకకాలంలో ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు, అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ప్రదోష పూజలో భాగంగా నందీశ్వర మండపం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు కార్తికేసన్ ఆధ్వర్యంలోని బృందం ప్రదోష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందీశ్వరునికిపంచామృతరాలతో అభిషేకం నిర్వహించారు. ఇచ్చారు. త్రయోదశి పూజ నేపథ్యంలో భక్తులు శివ ధ్యానములో తన్మయం పొందారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నిరుపేద రోగులకు వైద్య చికిత్స
### – ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో గ్రామసర్పంచులు



**సత్యవేడు/వరదయ్యపాలెం, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా నిరుపేద రోగులకు వైద్య చికిత్స అందుతున్నట్టు తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పెద్దఈటిపాకం సర్పంచ్ రూబెన్ గుర్తుచేశారు. మంగళవారం పెద్దఈటిపాకం సచివాలయ పరిధిలోని రాచపాలెం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో పెద్దఈటిపాకం, చిన్నఈటిపాకం గ్రామ సర్పంచులు రూబెన్, గోవిందస్వామి అధ్యక్షతన, ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రటరీ జలజశ్రీ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సోషల్ మీడియా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ద ఈటిపాకం సర్పంచ్ రూబెన్ మాట్లాడుతూ వైద్య సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజల ముంగిట్లోకి తీసుకుపోవాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇప్పటికే మొదటి విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అనేక మంది రోగులు వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా చికిత్స చేసుకోవడం జరిగిందన్నారు. మొదటి విడత కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి కావడంతో ప్రస్తుతం రెండో విడత కార్యక్రమం ప్రారంభమైందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన ఇటువంటి కార్యక్రమాలను చూడలేదన్నారు. నిరుపేదలు వ్యాధులకు గురైతే ఏ ఆసుపత్రికి వెళ్లాలో, వైద్య చికిత్స తదితర వివరాలు తెలిసేవి కావన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ముఖ్యంగా రోగులకు వైద్య పరీక్షలతో పాటు వైద్యుల సిఫార్సు మేరకు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్టు ఆయన చెప్పారు. దీంతోపాటు ఆరోగ్య కంటి రోగులను కూడా పరీక్షించి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేసే ప్రక్రియ కొనసాగుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయితే అలాగే వైద్య పరీక్షల నిర్వహణ ఎలా కొనసాగుతుందో పరిశీలించడం జరిగింది. వీరిని చిన్నపాండూరు పీహెచ్సీ వైద్యులు డాక్టర్ అనిత, ఆర్తో డాక్టర్ లోకేష్ ప్రతాప్, చిన్న పిల్లల వైద్య నిపుణులు ధన శేఖర్, కంటి టెక్నీషియన్ తేజస్వి తదితరుల వైద్య బృందం ఆధ్వర్యంలో పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. దీంతో పాటు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరో స్టాల్లో ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రమేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ ముత్యాలయ్య, మహిళా పోలీస్ ఆశాజ్యోతి, చిన్నపాండూరు పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ పావని కుమార్, ఎంపీహెచ్ఓ రవీంద్ర, ఫార్మాసిస్ట్ అనిత, ల్యాబ్ టెక్నీషియన్ నీరజ, ఏఎన్ఎంలు శాంతి, కోసి, ఆశావర్కర్లు నాగరత్నమ్మ, వెంకటమ్మ, పుష్ప, ఆరోగ్య మిత్ర మునెమ్మ తదితరులు పాల్గొన్నారు. ఇదే రీతిలో వరదయ్యపాలెం మండలం సంతవేలూరు నందు ఆరోగ్య సురక్ష–2కార్యక్రమంలో వైసీపీనాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, స్థానికనాయకులు, ప్రభుత్వఅధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులే దేశ భవితకు పునాదులు

## - విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**

విద్యార్థులే దేశ అభివృద్ధికి పునాదులు లాంటివారని విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి పేర్కొన్నారు. మంగళ వారం నగరం లోని స్థానిక సుందర రాజపురం నందు గల విజయం సిబిఎస్ఈ పాఠశాల యొక్క 4వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ఆర్.ఎల్.ఎన్. ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన గంగధార నెల్లూరు మండల విద్యా శాఖాధికారి గుణశేఖర్ పిల్లలనుదే శించి మాట్లాడుతూ విద్యార్థులు ఇంట్లో తల్లితండ్రుల మాటలు, పాఠశాలలో ఉపాధ్యాయుల మాటలను ఆచరిస్తూ వారి సూచనలను పాలిస్తూ తమ భవితను రూపొందించుకోవాలన్నారు. అంతేకాక తల్లి తండ్రులు కూడా తమ పిల్లల చదువు పై శ్రద్ధ వహిస్తూ వారికి కావలసిన సాంకేతిక పరిజ్ఞానాలను అందిస్తూ వాటిని సరైన రీతలో వినియోగించుకొనేలా చూసుకోవాలన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన జనార్ధన్, ఐసిఐసిఐ బ్యాకు మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేని వాతావారణాన్ని కల్పిస్తూ విద్యార్థులకు అసాధారణమైన విజయాలను అందిస్తున్న 'విజయం' ను ఆయన అభినందించారు. విజయం విద్యా ప్రణాళిక నైపుణ్యం. క్రమశిక్షణలతో కూడి వుంటుందని అందుకే 'విజయం' కు సంబంధించిన అన్ని విభాగాలలోనూ విజయం విద్యార్థులు ముందంజలో వుంటారని తెలిపారు. విజయం విద్యాసంస్థల అధినేత డా. ఎం.తేజోమూర్తి మాట్లాడుతూ విజయంకు సంబంధించిన అన్ని విభాగాలకు తమ సహకారాన్ని అందిస్తున్న విద్యార్థులకు తల్లితండ్రులకు ముందుగా ఆయన ధన్యవాధాలు తెలిపారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్యత కలిగి వుంటాడని వాటిని గుర్తించి అందులో వారిని అభివృద్ధి చేయడంలో గురువలతో పాటు తల్లితండ్రులు బాధ్యత వహించాలని తెలిపారు. విజయం విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ డా. ఎం. శైలజామూర్తి మాట్లాడుతూ తమ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఒత్తిడిలేని వాతావారణాన్ని కల్లిస్తూ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ వారి మానసిక శారీరక ఎదుగుదలకు కృషి చేస్తున్నామని అన్నారు. తదుపరి క్రీడా పోటీలలో అకడమిక్స్లలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఆనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లితండ్రులను ఎంతో ఆకర్షించాయి. ఈ. కార్యక్రమంలో సిబిఎస్ఈ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కౌశల్య అధ్యాపక బృందం పాల్గొన్నారు.







## వార్డు కార్యదర్శులతో సమీక్ష సమావేశం

### - నగర కమీషనర్ డా. జె అరుణ సమీక్ష



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

వార్డు సచివాలయం స్థాయిలో నిర్వహించాల్సిన పలు కార్యక్రమాలపై నగర కమిషనర్ డా. జె అరుణ మంగళవారం వార్డు కార్యదర్శులు, సీవోలు, ఆర్పీలతో వీడియో సమావేశం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఆడుదాం ఆంధ్ర, జగనన్న ఆరోగ్య సురక్ష-2, జన్ భాగీదారి కార్యక్రమాల నిర్వహణపై వార్డు కార్యదర్శులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్ భాగీదారి కార్యక్రమాలను వార్డు సచివాలయం స్థాయిలో పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నగరపాలక పరిధిలో బుధవారం 43, 12వ వార్డు సచివాలయాల్లో నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్య శిబిరాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. వైద్య శిబిరానికి హాజరయ్యే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నగరపాలక పరిధిలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న "ఆడుదాం ఆంధ్ర" మున్సిపల్ మండల స్థాయి పోటీలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. క్రీడల నిర్వహించే నాలుగు మైదానాల్లో చేపట్టిన ఏర్పాట్లను మరొకసారి సరి చూసుకోవాలన్నారు. సమావేశంలో సీఎంఎం గోపి పాల్గొన్నారు.

## ఆలిండియా ఎన్టీఆర్ ఫ్యాన్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**చిత్తూరు సిటీ, మేజర్న్యూస్:**

ఆలిండియా ఎన్టీఆర్ ఫ్యాన్స్ కర్ణాటక, తెలుగు ఫెడరేషన్ల నూతన క్యాలెండర్ను చిత్తూరులో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్రాజ్, మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు, చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు ముత్తుకూరు మేషాక్, నాయకులు సురేష్, త్యాగ రాజులు నాయుడు, మనోహర నాయుడు, యువరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పిటిసి శ్రీనివాసులు

**శాంతిపురం మేజర్ న్యూస్**



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ ఆదేశాల మేరకు ఆడుదామా ఆంధ్ర కార్యక్రమాన్ని శాంతిపురం మండలంలోని ప్రభుత్వ ఐటిఐ నందు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని మానవహారం ఏర్పడి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ యువత క్రీడలలో పాల్గొని మనసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలని క్రీడల పోటీలలో ప్రతి ఒక్కరు వారి యొక్క సత్తాను చాటి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ హేమమాలిని వారి సిబ్బంది,ఆడుదాం ఆంధ్ర మండల పరిశీలకుడు హరినాథ్ రెడ్డి,ఐటిఐ ప్రిన్సిపాల్ నగేష్ కార్యదర్శులు సుబ్రహ్మణ్యం ఆరిఫ్ వైస్సార్సీపీ నాయకులు శ్యాంరాజ్ సోషల్ మీడియా శాంతిపురం మండలం ఇంచార్జ్ సోము పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘనంగా ముగిసిన వికసిత భారత్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత భారత్ కార్యక్రమం తిరుపతి నగరంలోని 50 డివిజన్లో పూర్తిచేసుకుని ఘనంగా జరిగింది. మంగళవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను సిబ్బందిని బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేయాలని ఈ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా భగవాన్ బిర్సా ముండా జయంతి నవంబర్ 15న వికసిత భారత్ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం జనవరి 26తో ముగియనుంది అందులో భాగంగా తిరుపతి నగరంలో డిసెంబర్ 13న ఈ కార్యక్రమం అటహాసంగా ప్రారంభించారు. ప్రతిరోజు బిజెపి నాయకులతో పాటు అధికారులు ప్రజాప్రతినిధులు ఇందులో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు అర్హత ఉండి పథకాలను పొందలేని వారి గుర్తించి వారు పథకాలు పొందే విధంగా చర్యలు చేపట్టారు. తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో పాటు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సైతం పాల్గొన్నారు. 50 డివిజన్లో పూర్తి చేసుకున్న ఈ కార్యక్రమం మంగళవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రవిను వికసిప్ భారత్ సంకల్పయాత్ర వాహన సిబ్బంది రెడ్డప్ప రంజిత్ కుమార్, రాజేంద్ర, పోస్టల్ సిబ్బంది రంజిత్, రేడియో స్టేషన్ అధికారి సుధాకర్ మోహన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గుండాల గోపీనాథ్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మునిసి సుబ్రహ్మణ్యం, బిజెపి అధికార ప్రతినిధి చామంచిశ్రీనివాస్, నాయకులు అజయ్ కుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి, ప్రభాకర్ నాయుడు, వరప్రసాద్, డాక్టర్ శ్రీహరి రావు, డాక్టర్ నరేష్ పాల్గొన్నారు.

## 108 డ్రైవర్లను ఆప్కాసులో చేర్చాలి

### జెసి, డి ఎం హెచ్ ఓ కు డ్రైవర్లు వినతి

**సమస్యల పరిష్కరించుకోకుంటే ఆందోళనతో సమ్మె**

**108 సర్వీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

సుదీర్ఘకాలంగా వైద్య ఆరోగ్యశాఖలో సేవలందిస్తున్న 108 డ్రైవర్లను ఆప్కాస్ లో కలిపి ఆ సమస్యలను పరిష్కరించాలని 108 సర్వీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ యు శ్రీహరి లను 108 సర్వీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా వైద్య విభాగంలో పని చేస్తున్నామన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమతో చర్చలు జరిపి వేతనాలు పెంచారని, ఆ సందర్భంగా అచ్చం వ్యక్తం చేసామని గుర్తు చేశారు. కానీ అదే సందర్భంగా తమను కార్పొరేషన్ లో కలుపుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు కలపలేదని గుర్తు చేశారు.

## ఎనుమూరులో

## సామాజిక న్యాయ మహా శిల్పం

# సంతకాల సేకరణ



**పెనుమూరు ...మేజర్ న్యూస్..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం సంతకాల సేకరణ కార్యక్రమం మంగళవారం పెనుమూరులోని స్థానిక సచివాలయం ఆవరణలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కూడా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం తోనే ప్రభుత్వాలు నడుస్తూ ఉన్నాయని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం అందుతున్నాయని ఇదంతా అంబేద్కర్ రాసిన చట్టమేనని పేర్కొన్నారు. అనంతరం ప్రతి ఒక్కరూ సైన్ బోర్డు నందు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డి.ఎస్.పి పవన్ కుమార్, మండల శాఖ అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటరీలు స్థానిక అంబేద్కర్ స్ఫూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 2 వెంటనే రద్దు చేయాలి

## - అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

## - కార్మిక సంఘాల నేతల డిమాండ్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:**



జీవో నెంబర్ రెండును వెంటనే రద్దు చేస్తూ అంగన్వాడీల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి 29వ రోజుకు చేరింది. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించలేని రాష్ట్ర ప్రభుత్వం వారిని బలవంతంగా విధుల్లోకి తీసుకువచ్చేందుకు ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. అయితే అంగన్వాడీలు దీనికి ఏమాత్రం బెదరకుండా తమ సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియుసిల ఆధ్వర్యంలో జైలు బరో కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిలో పాత మునిసిపల్ కార్యాలయం వద్ద నుంచి అంగన్వాడీలు జెండాలు చేతపట్టుకుని ర్యాలీగా బయలుదేరారు. వారిని నాలుగు కాళ్ల మండపం వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దాదాపు 20 నిమిషాల పాటు రోడ్డుపైనే బైఠాయించి తిరిగి ర్యాలీగా ఈస్టు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. గంటపాటు అక్కడే బైఠాయించి సీఎం జగన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రమణ్యం లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి జీవో నెంబర్ 2 (ఎస్మా చట్టాన్ని) తెచ్చినా కార్మికులు ఏ మాత్రం భయపడే ప్రసక్తే లేదని చేతనైతే అరెస్టు చేసుకోవాలని నేరుగా పోలీస్ స్టేషన్ వద్దకే రావడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక ఇప్పుడు బెదిరింపులకు దిగడం రాష్ట్ర ప్రభుత్వానికి సరికాదన్నారు. కనీస వేతనం రూ 26 వేలు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ ఇవ్వాల్సిందేనన్నారు. లేని పక్షంలో ఈ పోరాటం ఎట్టి పరిస్థితుల్లో ఆగదని, మరింత తీవ్ర రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ నేను విన్నాను..ఉన్నాని చెప్పిన జగన్, ఇప్పుడు అంగన్వాడీలకు ఎందుకు న్యాయం చేయడం లేదని ప్రశ్నించారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లలో 10 పరిష్కరించామని చెబుతున్న ప్రభుత్వం వారు అడుగుతున్న కనీస వేతనం ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. అంగన్వాడీలను ప్రభుత్వం తక్కువగా అంచనా వేస్తోందని ఇప్పటికైనా తమ తీరు మార్చుకొని వారి డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె. రాధాకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కార్మికులు సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నారన్నారు. అయితే ప్రభుత్వం మాత్రం వారిపై దుర్మార్గంగా అణచివేతకు పాల్పడుతోందని విమర్శించారు. కార్మిక సంఘాల నేతలను చర్చలుగా పిలిచి సమస్యలు పరిష్కరించే దిశగా కాకుండా మరింత జఠిలం చేసేలా బెదిరింపులకు దిగడం మంచిది కాదన్నారు. తక్షణం జీవో నెంబర్ 2 రద్దు చేయాలని, అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. లేని పక్షంలో ఈ పోరాటం ఇంతటితో ఆగదని మరింత తీవ్ర రూపం దారుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రగతిశీల అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడ్లూరు భారతి, నాయకులు గంగాదేవి, శోభ, అరుణ, నాగరత్న, మొబీన, దామోదర్ నాయుడు, మోహన్, సుబ్రహ్మణ్యం నాయుడు, ప్రసాద్ రావు, సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, నాగరాజమ్మ, బుజ్జి, సాయి లక్ష్మి, జయచంద్ర, హేమలత, ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ డి రవి, కే వై రాజా పాల్గొన్నారు.

### రైల్వేలో కొత్త పెన్షన్ విధానాన్ని

# రద్దు చేయాలి

### - రిలే నిరాహార దీక్షలో దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



రైల్వేశాఖలో ప్రవేశపెట్టిన కొత్త పెన్షన్ విధానాన్ని తొలగించి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ తిరుపతి శాఖ ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో డాక్టర్ మర్రి రాఘవయ్య పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ మంగళవారం రెండో రోజు తిరుపతి రైల్వే స్టేషన్ మెయిన్ ఎంట్రన్స్ గేట్ వద్ద రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. అలాగే జాయింట్ ఫోరమ్ ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ పాత పెన్షన్ స్కీమ్, నేషనల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్, ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు వివిధ ప్రాంతాల్లో తమ రిలేనిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్-1 సెక్రటరీ పి.జయకుమార్, చైర్మన్ రహుమ్‌తుల్లా, ట్రెజరర్ పి ఎస్‌వి రెడ్డి, వైఎస్ చైర్మన్ టి.వి.కె.ఎస్ గిరీష్, దర్బార్ రెడ్డి, బ్రాంచ్-2 సెక్రటరీ ఆర్.ఆనంద బాబు, ట్రెజరర్ ఎన్.చంద్ర కాంత్, సోమశేఖర్, పెంచలయ్య, మునిశేఖ్ పాల్గొన్నారు.

### అక్కడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ సదస్సులో సంస్కృత వర్సిటీ అధికారులు




**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**

న్యూఢిల్లీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేసిన అకాడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ సదస్సు మంగళవారం జరిగింది. ఈ సదస్సులో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ఆచార్య గుళ్ళపల్లి శ్రీరామకృష్ణ మూర్తి ఆదేశాలతో విశ్వవిద్యాలయ పరీక్షానియంత్ర కులు డా.కంభంపాటి సాంబశివమూర్తి హాజరై విశ్వవిద్యాలయంలో ఏబిసి, నాడ్, డిజిలాకర్ లో ఈ.ఆర్.పి, సామర్థ్, పరీక్షావిభాగం ద్వారా జరిగిన కార్యాన్ని సమీక్షించారు. విశ్వవిద్యాలయ అనుదాన ఆయోగం ఉన్నతాధికారులు ప్రశంసించారు. ఈ సదస్సు విశ్వవిద్యాలయ అనుదాన ఆయోగ చైర్మన్ ప్రొ.ఎమ్.జగ దీశ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఇందులో దేశంలోని 57 సెంట్రల్ యూనివర్శిటీల ఏబిసి నోడల్ ఆఫీసర్లు, టెక్నికల్ పర్సన్స్ పరీక్షావిభాగంనుంచి బి.మానసభారతి, ఈ.ఆర్.పి విభాగం తారా చంద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో యూజీసీ సెక్రటరీ మనీష్ ఆర్. జోషి, జాతీయ డిజిలాకర్ కోఆర్డినేటర్ గౌరవ్ ఖరే, యూజీసీ జాయింట్ సెక్రటరీ విపిన్ కౌశల్, ప్రాజెక్ట్ లీడ్ శరద్ మిశ్రా పాల్గొన్నారు.

## బీసీ శ్రీకాంత్ రెడ్డికి అభినందన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి ఇటీవల బాధ్యతల స్వీకరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన చాంబర్లో ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. యూనివర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు.

## స్వచ్ఛందంగా విధులకు హాజరైన కార్మికులు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**



నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు కమిషనర్ హరిత హామీ మేరకు మంగళవారం నుండి తమ నిరసనను శాంతియుతంగా చేస్తూనే స్వచ్ఛందంగా విధులు నిర్వహిస్తున్నారని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి తెలిపారు. గత వారం రోజులుగా నగరంలో కార్మికుల సమ్మె ప్రభావంతో తిరుపతి నగరం అంత చెత్త కుప్పలతో నిండిపోయింది. దీనికి తోడు వర్షం వల్ల చెత్త కుప్పలు కుళ్ళి దుర్వాసన రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కోవిడ్-19 కేసులు, డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కమిషనర్ యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో కమిషనర్ ఇచ్చిన హామీలతో మంగళవారం ఉదయం నుండి పారిశుద్ధ్య కార్మికులు అందరూ స్వచ్ఛందంగా విధులకు హాజరై పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహించడం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్చల్లో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, యూనియన్ నాయకులు ఉన్నారు.

### నిరంతర వైద్య విద్యపై అధ్యాపకులకు శిక్షణ ప్రారంభం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:**



ఎస్వీ వైద్య కళాశాల, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగం, తమిళనాడు సీ.ఎం.సీ వేలూరు వైద్య కళాశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు తలపెట్టిన మూడు రోజులు నిరంతర వైద్య విద్య శిక్షణ కార్యక్రమం మంగళవారం ఎస్వీ వైద్య కళాశాలలో ఘనంగా ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 30 మంది వైద్య అధ్యాపకులకు వైద్య విద్య భోధనలో నూతన పద్ధతుల గురించి పూర్తి శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు వైద్య విద్య ప్రిన్సిపాల్ డా, పిపి. చంద్ర శేఖరన్ హాజరై నేషనల్ మెడికల్ కమిషన్ వారి ఆదేశాల మేరకు వైద్య విద్య బోధనలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలను వివరించారు. ఈ నూతన వైద్య విద్య బోధనా పద్ధతులు గురించి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు వలన క్లినికల్, నాన్ క్లినికల్ విభాగాల్లో వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అధునాతన పద్ధతుల్లో పేదవారికి వైద్యం ఎలా అందించాలో అనే అంశంపై చర్చించారు. దీనివలన పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించడంలో మెలకువలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఇందులో డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ డా. డి.సత్యనారాయణ మూర్తి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మాధవి లత, వైద్యులు, వైద్య అధ్యాపకులు పాల్గొన్నారు.

### శ్రీవారి సేవలో

## సినీ నటుడు సుధీర్ బాబు ఫ్యామిలీ



**తిరుమల, మేజర్‌న్యూస్:**

తిరుమల శ్రీవారిని సినీ నటుడు సుధీర్ బాబు దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో సుధీర్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఏడాదిలో ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.. నూతన సంత్సరంలో అందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నా, అరోంహార సినిమా చిత్రీకరణ జరుగుతుందని, త్వరలో ఆ సినిమా విడుదల కాబోతున్నట్లు సుధీర్ బాబు చెప్పారు.

# డిప్యూటీ సీఎం నారాయణ స్వామికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి జీడి నెల్లూరు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని ఎంపీపీ లతా బాలాజీ మండల కన్వీనర్ శేఖర్ రాజు అన్నారు. కార్వేటి నగరం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మచ్చలేని నాయకుడు నారాయణస్వామి టికెట్ ఇచ్చి తీరాలని పలువురు వ్యక్తం చేశారు. సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణస్వామి వారి దగ్గర లబ్ధి పొంది వారే కొందరు వద్దని చెప్పడం దారుణం అన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ఎంతో చేశారని, ఏ ప్రభుత్వం చేయనా అభివృద్ధి చేశారన్నారు. పెనుమూరు మండలం పులిగుండు వద్ద జ్ఞానేంద్ రెడ్డి వర్గం టికెట్ ఇవ్వరాదని చెప్పడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని జ్ఞానేంద్ర రెడ్డి వర్గానికి రెడ్డి కనపడలేదా, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నారాయణ స్వామికి పార్టీ టికెట్టు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వ్యక్తి వైయస్సార్ పార్టీ అభ్యర్థి నారాయణ స్వామికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేస్తే మరెన్నో సంక్షేమ పథకాల అమలు అవుతాయని తెలిపారు. మండలంలో ఉన్న వైసిపి కార్యకర్తలు అందరూ నారాయణ స్వామికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ధనంజయవర్మ, వైయస్సార్ సిపి నాయకులు ధన శేఖర్, వెంకట రత్నం, వెంకటేష్, లోకనాథ మురుగయ్య, గోవింద స్వామి, ఆకుల గోపి, ప్రభాకర్ రెడ్డి, కుప్పారెడ్డి, గోపి, ధనశేఖర్ యాదవ్, ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగయ్య మృతదేహానికి నివాళులర్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:**
కార్వేటి నగరం మండలం ఆలత్తూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు నాగయ్య మృతదేహానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థికసాయం సహాయం అందించారు. మాట్లాడుతూ ఇతను మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. వీరి వెంట సర్పంచి పుష్పాంజలి సర్వేసు జె సి ఎస్ కన్వీనర్ పురందర్, మండల కమిటీ సభ్యులు చిరంజీవి రెడ్డి, వార్డ్ మెంబర్లు సుధాకర్, నాయకులు జనార్ధన్ రెడ్డి,చిరంజీవులు నాయుడు, అనీల్, దాము ఆచ్చారి, కోటి నాయుడు, కృష్ణమూర్తి, గ్రామస్థులు సంతాపం తెలిపారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**



కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్రాంత భవనంలో 10నుండి లైఫ్ సర్టిఫికేట్ జారీ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం పెన్షన్ దారుల సంఘం భవనంలో ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్లు జారీ చేయబడుతుంది కనుక పెన్షన్దారులు అందరూ తమ వెంట ఫోన్ నెంబరు ఆధార్ నెంబర్ సి ఎఫ్. ఎస్ . ఎం నెంబర్ను తప్పనిసరిగా తమ వెంట తీసుకుని రావలెను. పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్ల జారీ చేసే విషయాన్ని ప్రతి ఒక్కరు ఇతరులకు తెలియజేసే అందరూ వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. పెన్షన్ దారుల సంఘం అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రకటనలో తెలిపారు.

## వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నడింపల్లి యువరాజు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో నూతనంగా వాకర్స్ అసోసియేషన్ ప్రారంభించారు, నూతన కార్యవర్గ ఎన్నిక ఏర్పాటు చేశారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా నడింపల్లి యువరాజు, సెక్రటరీగా గురువర్మ, నియమించినట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మురళి మోహన్ తెలిపారు, నూతనంగా ఎంపికైన నడింపల్లి యువరాజు మాట్లాడుతూ త్వరలోనే నూతన సభ్యులను ఎంపిక చేసి అసోసియేషన్ రిజిస్టర్ చేస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు, ఈ సమావేశంలో, వాకర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మురళి మోహన్, వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ ,జిల్లా వ్యాధి నిరోధక ఆఫీసర్ డాక్టర్ పి రవి రాజు ,వాకర్స్ అసోసియేషన్ మాజీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవి రాజు,నడింపల్లి రోహిత్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల పైన ప్రభుత్వ నిర్బంధం ఆపాలి

**పలమనేరు మేజర్ న్యూస్**



మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్బంధ మోపడం, అక్రమ అరెస్టులు చేయడం సరి కాదని వాటిని వెంటనే ఆపాలని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ డిమాండ్ చేసింది. 7వ రోజు సమ్మెలో భాగంగా మంగళవారం మున్సిపల్ కార్మికులకు జాతీయ మానవ హక్కుల సంస్థ బృందం మద్దతు పలికారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలయుధం, మనీ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించకపోవడం దారుణం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను మాత్రమే అడుగుతున్నారని, చాలి చాలని వేతనాలతో కార్మికులు పస్తులతో అనేక ఇబ్బందులు పడుతున్న పాలకులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరికాదన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస సౌకర్యాలు భద్రత లేక నిత్యం ప్రమాదపుటంచుల్లో విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు పెంచమని అడిగితే పోటీ కార్మికులను తెచ్చి పనులు చేయించడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కార్మికులు పట్టణాలను చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేస్తున్నారు కాబట్టి రోగాల బారిన పడకుండా ఉన్నారని, ఎవరూ చేయలేని త్యాగం మున్సిపల్ కార్మికులు చేస్తున్నారనే విషయం ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కనీస వేతనం 26,000, గ్రాట్యుటీ, అర్హులైన వారికి ప్రమోషన్లు, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, సుబ్రమణ్యం, ఆనంద్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను తెరిచి చిన్నపిల్లలు, గర్భవతులకు సేవలందిద్దాం



**కల్లూరు మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలను తెరిచి చిన్నపిల్లలకు, గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందిద్దామని అంగన్వాడీ వర్కర్లు మాట్లాడుతూ విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చాలీచాలని జీతాలతో అంగన్వాడీ వర్కర్లు పనిచేయడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు సర్వీసులు 62 సంవత్సరాలు పెంపు, మినీ అంగన్వాడీ వర్కర్లకు ప్రమోషన్ కల్పించుట, పదవీ విరమణ పొందిన అంగన్వాడీ వర్కర్లకు 50 వేల నుండి లక్ష రూపాయలకు పెంపు, అదేవిధంగా ఆయాలకు 20వేల నుండి 50 వేలకు పెంపు, పెండింగ్ లో ఉన్న అద్దె భవనాలు బిల్లులు చెల్లించుట, సకాలంలో ట్రావెల్స్ అలవెన్స్ చెల్లించుట, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను ముందుగానే సవరణ చేసి కార్యకర్తలకు వీలు కల్పించుట తదితర అంశాల పైన రాష్ట్ర మంత్రివర్గం సానుకూలుగా స్పందించిందని అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లు ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని అంగన్వాడి కేంద్రం తెరిచి చిన్నపిల్లలకు, గర్భవతులకు పౌష్టిక ఆహారాన్ని అందించడంతోపాటు తమ సేవలను కొనసాగించాలని కోరారు. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుత ప్రభుత్వంలో అంగన్వాడి వర్కర్లకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాజకీయాలను ముడి పెట్టుకుని ధర్నాలు చేయటం బాగా లేదన్నారు. అంగన్వాడీ వర్కర్ల పెండింగ్లో ఉన్న డిమాండ్లను అంచలవారిగా పరిష్కరించడం జరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు చిన్నమ్మ , అన్నపూర్ణ, సంపూర్ణ, అఖిల, రోజా రాణి, పార్వతి, రెడ్డమ్మ, చంద్రకళ, సాహబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):**
కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల కార్మికుల నిర్మూలలపై అవగాహన

**– సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ పగడాల శ్రీనివాసరావు**




**పలమనేరు మేజర్ న్యూస్**
పట్టణంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ మరియు పలమనేరు సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ పగడాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాల కార్మికుల నిర్మూలన కోసం ప్రత్యేకంగా అవగాహన ర్యాలీను చెప్పడం జరిగింది. ఆమే రకు సుప్రీంకోర్టు హైకోర్టు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు పలమనేరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మధుబాబు పోలీసు శాఖ న్యాయశాఖ ఆధ్వర్యంలో పలు హోటల్లు దుకాణాల ఇటుక బట్టీలను తనిఖీలు చేపట్టారని ఇందులో భాగంగా బాల కార్మికుల నిర్మూలన గురించి పలు దుకాణదారుల యాజమానులకు క్లుప్తంగా వివరించామని కాగా 18 సంవత్సరాలు లోపు ఉన్న పిల్లలను పనిలో ఉంచుకుంటే చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే 40 వేల రూపయలు జరిమానా తో పాటు సంబంధిత యజమానికి ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని జడ్జ్ వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మధుబాబు పలమనేరు ఏఎస్ఐ పళని కోర్టు సిబ్బంది తోపాటు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి పులివర్తి నాని



**పాకాల, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట దొంగ ఓట్లు పై ఆమరణ నిరాహార దీక్ష శాంతియుతంగా చేస్తున్నప్పుడు వైసీపీ నేతలు మరియు పోలీసులు కలిసి కుట్రలతో అడ్డుకున్నందుకు మనస్తాపం చెంది, పెట్రోల్ పోసుకుని నిప్పు పెట్టుకోవాలని నాని ప్రయత్నించినపుడు పెట్రోల్ కళ్లలో పడటం, ఒళ్లంతా పెట్రోల్‌తో తడిసి ముద్ద అవటం వల్ల మరియు పోలీసులకు, కార్యకర్తలకు, ఆయనకు మధ్య ఎక్కువ తోపులాటలు జరగడం వల్ల ఆయన తీవ్ర అస్వస్థత గురై స్విమ్స్ ఆసుపత్రి లో వైద్యం పొందుతున్న విషయం తెలిసింది. మంగళ వారం ఉదయం 10.00 గంటలకు పాకాల లోని సుబ్రమణ్యస్వామి దేవాలయంలో ఆయన త్వరగా కోలుకోవాలని మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని నాని త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని పూజలు నిర్వహించి అర్చనలు చేశారు.

## ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి కార్యక్రమానికి ఆహ్వానం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్)**

ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు జనవరి 10వ తేదీ నుండి చౌడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రారంభమవుతాయని ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు క్రీడాభిమానులు గ్రామస్థాయిలో గెలుపుంది మండల స్థాయికి అర్హత సాధించిన వారు పాల్గొని జయప్రదం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చౌడేపల్లి నందు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ఎంపీపీ గాజుల రామ్మూర్తి, జడ్పిటిసి నడింపల్లి దామోదర రాజు, చౌడేపల్లి సర్పంచ్ భరత్ వరుణ్, ఉప సర్పంచ్ అల్తాఫ్, తహసిల్దార్ మాధవరాజు, ఎంఈఓ కేశవరెడ్డి, తిరుమల, ఎంపీటీసీ శ్రీరాములు, వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి. గోవిందయ్య, గంధం మంజునాథ్, సి.అర్.పి లు రఘు, సుబ్రహ్మణ్యం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ నగరం చెరువు వద్ద వెలిసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మోహన్ రాజు, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### త్యాగధనుల కుటుంబంపై

# ఆరోపణలు మానుకోవాలి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటుగారి భాస్కర్**



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబంపై డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పోటు గారి భాస్కర్ హితవు పలికారు.పోటుగారి భాస్కర్ వెదురుకుప్పంలో మంగళవారం ప్రకటన విడుదల చేశారు.యాదృచ్ఛికంగా జరిగిన వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణాన్ని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి కోసం రిలయన్స్ సంస్థను, కాంగ్రెస్ పార్టీని ముద్దాయిగా చేసి నేడు అదే రిలయన్స్ సంస్థ భాగస్వామి నేతానియా ను రాజ్యసభకు పంపింది మీరు కాదా? కాంగ్రెస్ పార్టీని పూర్తిగా దెబ్బ తీయడానికి వై ఎస్ ఆర్ "కాంగ్రెస్ " గా పేరు పెట్టుకొని అధికారం లోకి వచ్చింది మీరు కాదా? వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి సుమారు 15 సంవత్సరాలు కావస్తున్నా ఇంకా కూడా యాద్రుచ్ఛికంగా జరిగిన ఆయన మరణాన్ని వక్రీకరించి మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని పోటుగారి భాస్కర్ అన్నారు.అప్పట్లో కాంగ్రెస్ పార్టీ పై నిందలు మోపి ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ, మైనారిటీ ఓటర్లను మభ్యపెట్టారన్నారు. నేడు అదే వర్గాల ప్రజలు నిజం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారన్నారు. సోనియా గాంధీ పై నారాయణ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిన్న హైదరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్లు రవి డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై కేసు పెట్టడం జరిగిందన్నారు.

### సూర్య దినపత్రిక

## క్యాలెండర్ ఆవిష్కరణ

**బుచ్చి నాయుడు కండ్రిగ, మేజర్ న్యూస్:** సూర్య దినపత్రిక క్యాలెండర్ ను మండల తాసిల్దార్ భార్గవి, ఎంపీడీవో సాయి లహరి బి ఎన్ కండ్రిగ పాత్రికేయులు మంగళవారం క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఇరువురు కోరడమైనది. ఈ కార్యక్రమంలో మండల సూర్య దినపత్రిక విలేకరి సిద్ధేశ్వర్, వీఆర్వో భాస్కర్, సచివాలయ సర్వేర్ అనిల్ కుమార్, ఆంధ్ర నాడు రిపోర్టర్ చింతా మురళి, కలత్తూరు ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పెరిమిడి గిరి తదితరులు పాల్గొన్నారు.



## బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పంచాయతీకి అప్పగించాలి



**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** చౌడేపల్లి మండలం, చారాల గ్రామపంచాయతీ తిప్పకుంట సమీపంలో గల ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అలాగే సర్వేనెంబర్ 115 నందు దాదాపుగా 10 సెంట్ల స్థలాన్ని గ్రామపంచాయతీ కి అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని చౌడేపల్లి తాహసిల్దార్ కి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి మన స్థాయి దళిత నాయకులు స్థానిక నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు, బ్యాంకు రెడ్డెప్ప మాట్లాడుతూ సామాజిక సమతా సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గాని, విగ్రహానికి గాని పూలమాలవేసి నివాళులర్పించాలిసిన అవసరం ఉంది.కావున ఈ కార్యక్రమం కోసం అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామపంచాయతీ అధికారులు సొంతం చేసుకోవాలని తెలియజేశారు.

## టిడిపిని ఆశీర్వదించండి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** టిడిపిని నిండు మనసుతో ఆశీర్వదించాలని ఆ పార్టీ పుంగనూరు ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డి మంగళవారం కోరారు. పుంగనూరు మండలం పూజిగానిపల్లి, మోదుగులపల్లి పంచాయతీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆరవ రోజు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. టిడిపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పగడాల రమణ రూరల్ అధ్యక్షులు శ్రీ విరూపాక్ష ,జనసేన పుంగనూరు టౌన్ ప్రసిడెంట్ శ్రీ నరేష్ రాయల్, జిల్లా ప్రోగ్రామ్స్ సెక్రటరీ శ్రీ చైతన్య రాయల్, ప్రధాన కార్యదర్శి హరీ నాయక్, బాలాజీ నాయక్, మురళి రాయల్, టీవీ రమణ, నాగ తేజ, పురుషోత్తం,నందు, భూషణ్ లు పాల్గొన్నారు.

## ప్రగతి పథం లో మహిళా జగనన్న తోనే సాధ్యం



**చౌడేపల్లి (మేజర్ న్యూస్) :** రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంతోనే మహిళా సాధికారత చేకూరిందని మండల వైకాపా అధ్యక్షులు అంజిబాబు అన్నారు. మంగళవారం మండలం లోని పుదిపట్ల, లద్దిగం, కాటిపేరి గ్రామ పంచాయతీలలోని డ్వాక్రా మహిళలతో వై యస్ ఆర్ ఆసరా ప్రి లాంచింగ్ కార్యక్రమం స్థానిక ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు గాజుల రమూర్తి ,నరసింహ యాదవ్,సుధాకర్ రెడ్డి ల తో కలసి నిర్వహించారు. జగనన్న ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు, తో పాటు మండలం లో మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , మరియు పార్లమెంటు సభ్యులు మిదున్ రెడ్డి ఆశీస్సు లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందినది అన్నారు. రానున్న ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మిదున్ ను ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు ,సచివాలయ కన్వీనర్ రుక్మిణమ్మ,సింగల్ విండో అధ్యక్షులు రవిచంద్ర రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్,సర్పంచులు, ఎంపీటీసీ లు సావిత్రి,రఘు రామిరెడ్డి, అనూరాధ, హైమవతి, శ్రీరాములు,మునెమ్మ, వైకాపా ఎస్సీ అధ్యక్షుడు వి. గోవిందయ్య నాయకులు రవికుమార్ రెడ్డి,బాబురెడ్డి,మల్లీశ్వర్ రెడ్డి, ఏ పి యమ్ సర్వోత్తం రెడ్డి, సీసీలు, సంఘమిత్రలు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో జరిగే ఆంధ్ర ఆడుదాం క్రీడలు విజయవంతం చేయండి

**: ఎంపీపీ లతా బాలాజీ**



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** నేటి నుంచి మండల స్థాయిలో జరిగే ఆంధ్ర ఆడుదాం క్రీడలను విజయవంతం చేయాలని కోరుతూవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేటి నుంచి వారం రోజుపాటు సచివాలయ జరిగిన క్రీడల్లో గెలుపొంది మండల స్థాయి క్రీడలకు ఎంపికైన అభ్యర్థులు క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ ర్యాలీలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, ఎంపీడీవో మోహన్ మురళి, ఈవో పి ఆర్ డి లక్ష్మీపతి, మండల విద్య శాఖ అధికారులు విజయ్ కుమార్, మనోజ్ కుమార్, ఈవో మణి, వ్యాయామ ఉపాధ్యాయులు మాండయ్య, తిరుమలరాజు, మురళి రాజు, విద్యార్థులు క్రీడాకారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం విద్యా వనరుల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్స్ మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమార్ ,మనోజ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు కరణం గిరిబాబు, జిల్లా క్రీడా కన్వీనర్ మాండవ్య మరియు మండల మహిళా కన్వీనర్ సుప్రసన్న పాల్గొన్నారు. ఉపాధ్యాయులు సమిష్టిగా విద్యాభివృద్ధికి కృషిచేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని మండల విద్యాధికారులు ఆకాంక్షించారు.

# నరేంద్రమోదీ సంకల్పమే
# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర-కోలా



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలు ప్రకారం వికసిత్ భారత్ బస్ యాత్ర వాడవాడలా జరుగుతున్న కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ ప్రజలు వికాసమే దేశ వికాసమనే లక్ష్యముతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంకల్ప కృషితో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం పాతవీరాపురం పంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ 2014 సంలో దేశ ప్రధాన మంత్రి అయినప్పటి నుంచి దేశ అభివృద్ధి కోసం అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటి సక్రమమైన అమలు కొరకు వికసిత్ భారత్ సంకల్ప సభల్లో అధికారులు పథకాలు లబ్ధిదారుల తో కలిసి వాడవాడలా సభలు నిర్వహించారు. వాటిలో జనధన్ పథకము, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పి. ఎం. కిసాన్ పథకములు, మహిళ సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకము, ఉజ్జల గ్యాస్, రైతుల కోసం పథకాలు, ఇంకా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలకు వికసిత్ సంకల్ప బస్ యాత్ర పేరుతో చక్కటి బాట వేశారని కోలా ఆనంద్ నరేంద్రమోదీ ని కొనియాడారు. కావున ప్రజలందరూ సదరు నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ ప్రజలను కోరారు. ఇంతటి కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తూ లబ్ధిదారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనర్ మరియు రాష్ట్ర కార్యదర్శులు కోలా ఆనంద్ కుమార్, సూరిపాకుల ముని సుబ్రమణ్యం, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, బీజేపీ నాయకులు అమ్మపాలెం రమణారెడ్డి, నియోజకవర్గ ప్రోగ్రాం కో - ఆర్డినేటర్ ఎస్. వి. రమణ, మండల ఇంచార్జ్ కుప్ప ప్రసాద్, ప్రధాన కార్యదర్శిలు గునకల వెంకటసుబ్బయ్య, గుళూరు దామోదరం, మాజీ అధ్యక్షులు కొంగర మునస్వామిరెడ్డి, పగడాల ప్రతాప్, మాదమాల సురేష్, కోలే షణ్ముగం, సర్పంచ్ షేక్ కర్రిముల్ళ, కొంగర భరత్, చెంచురెడ్డి, సుబ్బారెడ్డి, పంచాయతీ సెక్రటరీలు షేక్ షఫీ, వినోద్, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆలం గోపాల్ నాయుడు భౌతిక కాయానికి నివాళులు
**- శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేత బొల్లినేని జగన్నాథం నాయుడు**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి మండలం పోలి గ్రామంలో ఆలం గోపాల్ నాయుడు ఆకస్మిక మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి శ్రీకాళహస్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామేశ్వర యాదవ్, బొల్లినేని జగన్నాథం నాయుడు, తిరుపతి పార్లమెంటరీ పార్టీ రైతు విభాగం ఉపాధ్యక్షులు తక్కెళ్ళపాటి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు, శ్రీకాళహస్తి మాజీ కౌన్సిలర్ పరిమి ప్రసాద్ నాయుడు, కుమార్ నాయుడు తదితరులు గోపాల్ నాయుడు భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా మేము ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం చేపట్టిన
## ఏ.ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్



**రేణిగుంట, మేజర్ న్యూస్:**
తను ఎంతగానో అల్లారు ముద్దుగా పెంచుకున్న శునకము స్నూపి 5వ వర్ధంతి సందర్భంగా పలువురికి అన్నదాన కార్యక్రమం చేపట్టిన ఏ ఎంఏ జబ్బార్ ట్రస్ట్ అధినేత డాక్టర్ షేక్ ఫరీద్ బాబా సతీమణి సేవ పురస్కార అవార్డు గ్రహీత షేక్ హసీనాబాను దంపదులు. మంగళవారం రేణిగుంట పట్టణంలో నివాసం ఉంటున్న డాక్టర్ షేక్ ఫరిధ్ బాబా కుటుంభ సభ్యులు మనుషుల్లో మానవత్వం అంతరించిపోతున్న ఈ రోజుల్లో ఇంకా మానవత్వం బ్రతికే ఉంది అన్న ఒక పదానికి నిలువెత్తు నిదర్శనం చూపుతూ 14 సంవత్సరాలుగా తమ ఇంట్లో అపురూపంగా పెంచుకున్న శునకము స్నూపీ మరణం తట్టుకోలేక, తన జ్ఞాపకార్థం అనేక జంతువులకు ఆహార అందించడం గత 4 ఏళ్ళుగా వర్ధంతి ని నిర్వహిస్తూ పేద ప్రజలకు అన్నదానా కార్యక్రమాన్ని నిర్వహించరు. ఆనంతరం డాక్టర్ షేక్ ఫరీద్ బాబా మాట్లాడుతు స్నూపీ నాలుగేళ్ల క్రితం మరణించడం కుటుంబాన్ని చాలా బాధ కలిగించిందని అప్పటినుండి ప్రతి ఏటా స్నూపీ వర్ధంతి రోజున సమాధి వద్ద నివాళులు అర్పించి ఇంట్లో ఉంచుకున్నటువంటి చిత్రపటానికి పూలమాలవేసి సంఘీభావం తెలుపుతామని అలాగే 5వ వర్ధంతి సందర్భంగా రానున్న రోజుల్లో ప్రతి యొక్క సేవా కార్యక్రమాలను నా మనవడి చేతిలో మీదుగానే చేయాలని నిర్ణయించుకొని మొట్టమొదటి దీవెనలను అయినటువంటి స్నూపీ వర్ధంతి రోజు నుండి ప్రారంభించాలన్న సంకల్పంతో వర్ధంతి వేడుకలను మనవడి చేతుల మీదు గానే నిర్వహించామని తెలిపారు.

## జనసేన ప్రచారరథంకు ప్రత్యేక పూజలు
**- శ్రీకాళహస్తి జనసేన పార్టీ నాయకురాలు కోట వినుత చంద్రబాబు,**



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**
శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఎన్నికల ప్రచారానికి అన్ని హంగులతో మినీ వారాహీ పేరుతో ఒక ప్రత్యేక వాహనాన్ని తయారు చేసి, మంగళవారం నియోజకవర్గం వేడం గ్రామంలో వెలసిన ప్రసిద్ది గాంచిన శ్రీ కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో నియోకవర్గ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు. పూజ అనంతరం ఆలయం నుండి నియోజకవర్గ కేంద్ర పార్టీ కార్యాలయంకు ప్రచార రథంను తీసుకెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ధర్మయ్య మృతి వైయస్సార్ పార్టీకి తీరని లోటు
**- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మన కుటుంబ సభ్యుడు ఒక్కరోజు శ్రీకాళహస్తి మున్సిపల్ మాజీ చైర్మన్ డిష్ ధర్మయ్య శివైక్యం చెందడం చాలా బాధాకరం. వారి మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మయ్య ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, ధర్మయ్య పోటో వాడగలరు

## మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి: ఆర్ రాధారాణి



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:**
మండలం లోని పాండురు గ్రామం లోని మామిడి తోటలను సత్యవేడు ఉధ్యాన శాఖ అధికారి ఆర్ రాధారాణి పరిశీలించారు. మామిడి తోటలలో పూత అన్ని చెట్లలో సమానంగా రావడానికి మరియు ఆడపూత శాతం పెంచడానికి, పోటాషియం నైట్రేట్ (13.00.45)10గ్రా ఒక లీటరు నీటికి మరియు బోరాన్ 2గ్రా ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవా లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి, 2మి.లీ. మాంకోజెబ్ 2.5గ్రా ఒక లీటరు నీటికి చెట్ల మెదల్ల నుంచి చెట్టు మెత్తం తడిచేవిదంగా పిచికారి చేసుకోవాలి అని సత్యవేడు ఉధ్యాన శాఖ అధికారి ఆర్ రాధారాణి తెలియజేశారు.

**Change of name :**
I,Kotangale Narendra Kumar Suresh. (Old Name) R/O Vinoba Nagar,Vidhya Nagar, Tumsar, Bhandara, Maharashtra -441912 have Changed my name To NARENDRA SURESH KOTANGALE

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్ : 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్ : 63011 07116

**విలేకరులు కావలెను**
నేటి దినపత్రిక సూర్యలో కింద మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, నారాయణవనం, కెవిబి పురం

## మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ సమావేశంలో పాల్గొన్న విసి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం శిక్షా మంత్రాలయం మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ 26వ సమావేశం మంగళవారం న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి జాతీయ సంస్కృతం విశ్వవిద్యాలయం వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.యస్.ఆర్ క్రిష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకించి విశ్వవిద్యాలయాల్లో సంస్కృత శిక్షకు, దానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి భారతదేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన వైస్ చాన్సలర్స్, మాజీ విసిలు, సంస్కృత పండితులు, వివిధ విషయాలలో నిష్ణాతులు పాల్గొన్నారు. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తరఫున ప్రొఫెసర్ కృష్ణమూర్తి పాల్గొని, విశ్వవిద్యాలయంలో ఉన్న వివిధ అంశాలను వివరించారు. అదే విధంగా భవిష్యత్తులో చేపట్టబోయే వివిధ కార్యాచరణలను సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వివిధ అధికారులు జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం నూతన ప్రకల్పనాలను కార్యప్రణాళికలను అభినందించారు.

## మహిళా వర్సిటీలో ముగిసిన శిక్షణ తరగతులు



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ఎం.ఉషారాణి ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్, మహేంద్ర ప్రైడ్ క్లాస్ రూమ్ ప్రాజెక్ట్ భాగంగా నాంది ఫౌండేషన్ ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఏడు రోజుల శిక్షణ తరగతులు మంగళవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ యన్.రజిని విచ్చేసి భవిష్యత్తుకు ఏ విధంగా నైపుణ్యాన్ని వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి చైర్మన్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు మోహన్ రెడ్డి, పాలకమండలి సభ్యులు కలిసి స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వారికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు స్వామి అమ్మవార్లు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్లు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది వేద పండితులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కరపత్రాలు పంపిణీ

**- తెలుగుదేశం పార్టీ మహిళ నేత బొజ్జల రిషిత రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం 9 వవార్డు దక్షిణ కైలాస నగర్ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ మిన్నల్ రవి, మాజీ కౌన్సిలర్ సుప్రజ, కరీం, వెంకటేష్ చౌదరి, రామచంద్రయ్య, దార పాండు, కుమారి, వరుణ్, చంద్ర, మాధవ, రమేష్, చెంగామ నాయుడు,మధు, రాజేష్ ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 9వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్యకర్తలు జైలు భరో

**- అంగన్వాడీలను అరెస్టు చేసిన పోలీసులు... సొంత పూసి కత్తిపై విడుదల చేసిన పోలీసులు**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:**
అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అంగన్‌వాడీలు, మున్సిపల్, సమగ్రశిక్షా ఉద్యోగులకు మద్దతుగా మంగళవారం అన్ని కార్మిక సంఘాలు జైల్‌భరోకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో చంద్రగిరిలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా అంగన్వాడీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అంగన్వాడీలను అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లిన అంగన్వాడీలను సొంత పూచి కత్తుపై



వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ నాయకురాలు ప్రియదర్శిని మాట్లాడుతూ,మా సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె చేస్తుంటే చేతకాని జగన్ సర్కార్ ఎస్మా పేరుతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం దుర్మార్గమన్నారు.మా సమస్యలు పరిష్కారం చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు .అంగన్‌వాడీల కోరికలపై ఇదే వైఖరితో సీఎం జగన్ ఉంటే, మరో మూడు నెలల్లో ఇంటికి పంపిస్తామని చెప్పారు. అంగన్‌వాడీలతో పెట్టుకుంటే జగన్ సర్కార్ కూలడం ఖాయం,ఎన్ని అడ్డంకులు సృష్టించినా మేము సమ్మె కొనసాగిస్తాం ఆమే స్పష్టం చేశారు. ఇప్పటికైనా జగన్ సర్కార్ కనీస వేతనాలు ఇవ్వాలని. గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే మినీ అంగన్‌వాడీల కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘాల నాయకురాలు వాణిశ్రీ, నాగరాజమ్మ, సుభాషిని హరిత తరిణి కుమారి సరళ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మెల్యేగా మోహిత్ రెడ్డిని గెలిపించండి

**-గడపగడపకు మన ప్రభుత్వంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చంద్రగిరి పట్టణంలోని జమన్లవీధి, ఆర్ఎప్ రోడ్డు, భారతీ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి గడపలో జగనన్న సంక్షేమ పథకాల జాబితాను అందిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు.. ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజయానికి అండగా నిలుస్తాయని వెల్లడించారు. గడపగడపలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘన స్వాగతం లభించగా చెవిరెడ్డి చేసిన మేలును తాము మరవలేమని తప్పకుండా వచ్చే ఎన్నికల్లో మోహిత్ రెడ్డిని గెలిపించుకుంటామని పలువురు మహిళలు, వయోవృద్దులు మాట ఇచ్చారు. స్థానికంగా వచ్చిన సమస్యలపై తన వెంట వచ్చిన అధికారులతో చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటీసీ యుగందర్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు చర్చించి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూడాలని సూచించారు.

**ప్రతి వీధిలో అపూర్వ స్వాగతం**

చంద్రగిరి పంచాయతీలో పర్యటిస్తున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి పూలవర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అర్హతే ప్రామాణికంగా తీసుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల ఎంతో మందికి లబ్ధి చేకూరిందని, గత ప్రభుత్వంలో అన్ని అర్హతలు కలిగియున్నప్పటికీ తమకు ఏలాంటి లబ్ధి లభించలేదని పలువురు మహిళలు హర్షిత్ రెడ్డికి వివరిస్తూ సంత్రుప్తి వ్యక్తం చేశారు.

## భూ ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోండి

**మీడియాతో బాధితులు జ్యోతి వేడుకోలు**



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
ఉపాధ్యాయ నగరంలో సర్వేనెంబర్ 11/2బీ2 ఏలోనున్న తమ భూమి ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారెసి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సత్యనారాయణ పురానికి చెందిన బాధితురాలు జ్యోతి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జ్యోతి, హేమహెప్సీబా వారి కుటుంట సభ్యులతో కలిసి మాట్లాడారు. నదరు సర్వేనెంబర్ లోని 25 సెంట్లు భూమిని భూమి హక్కుదారుడైన కిరణ్కుమారెడ్డి వద్ద 2005లో కొనుగోలు చేశామని తెలిపారు. 2006లో తమ భూమిలో పిల్లర్లతో కూడిన ప్రహరీని నిర్మించడం జరిగిందన్నారు. ఈ భూమిని తమ కుమార్తెలకు పసుపు కుంకుముల క్రింద రాసి ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూమిలో ఇళ్లు నిర్మించు కునేందుకు ప్రయత్నిస్తే కొందరు మహిళలను తీసుకొచ్చి ఈ భూమి వారిదేనని అడ్డుకుంటూ దౌర్జన్యానికి దిగుతున్నారని వాపోయారు. ఈవిషయంపై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు అక్రమణదారులను తరిమేశారని తెలిపారు. అయినా వారు భూమికి సంబంధించిన ఎలాంటి పత్రాలు చూపకుండా ఈ భూమి తమదేనంటూ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాధితురాలు జ్యోతి కుటుంబ సభ్యులు హేమ హెప్సీబా, జూలీ హిలీనా, లీనా విలోన్స్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరిలో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య టెక్నో పాఠశాల ఏజీఎం సురేష్ ముందస్తుగా పాఠశాల విద్యార్థులకు సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మకర సంక్రాంతి లేదా సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యమైన పండుగగా నిలిచింది. సంక్రాంతి పండుగనే దేశంలో చాలా వైభవంగా జరుపుకుంటారు. మనదేశంలోనే కాకుండా విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటారు. సూర్యుడి మార్పును కూడా ఈ పండగ సూచిస్తుంది. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఇది జనవరి మాసంలో జరుగుతుంది. సాధారణంగా సంక్రాతి ప్రతి ఏటా జనవరి 14వ తేదీ జరుగుతుంది. సంక్రాంతిని ఉత్తరాయణగా కూడా పిలుస్తారు. ఎందుకంటే మకర సంక్రాంతి రోజు నుంచి సూర్యుడు ఉత్తరం వైపు పయనిస్తాడని చెబుతారు. ఈ సమయంలో దేశవ్యాప్తంగా పంటలు చేతికొస్తాయి కాబట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో సంక్రాంతిని ప్రజలు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో నివసించే హిందువులు, సిక్కులు సంక్రాంతి పండగను మాఘీ అని పిలుస్తారు . గోవా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మకరసంక్రాంతిగా పిలుస్తారు. పల్లెటూరి వాతావరణంలో సంక్రాంతి పండుగను ఎలా నిర్వహిస్తారో పాఠశాలలో సంక్రాంతి వాతావరణాన్ని కల్పించేలా ముస్తాబు చేశారు. పాఠశాల భోగిమంటలు, సంప్రదాయ బద్ధంగా రంగవల్లికలు ఏర్పాటు చేశారు. సాంప్రదాయ దుస్తులతో విచ్చేసిన విద్యార్థులు నిరూపించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జమీర్ భాష, డీన్ విజయ్ కుమార్, ప్రైమరీ ఇంచార్జ్ యాస్మిన్, ఏవో కిషోర్ కుమార్, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్‌కి కృతజ్ఞతలు తెలిపిన చీఫ్ పీఆర్వో తలారి రవి



**తిరుపతి, మేజర్‌న్యూస్:**
టీటీడీ చీఫ్ పీఆర్వోగా తనకు పదోన్నతి లభించిన సందర్భంగా తలారి రవి మంగళవారం సాయంత్రం టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీటీడీ పరిపాలనా భవనంలో చీఫ్ పీఆర్వోగా నూతన బాధ్యతలను చేపట్టిన అనంతరం తలారి మంగళవారం సాయంత్రం పద్మావతి పురంలోని భూమన నివాసం వద్ద భూమన కరుణాకర రెడ్డిని కృతజ్ఞతా పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సత్కరించారు. టీటీడీ చీఫ్ పీఆర్వోగా భాధ్యతలు చేపట్టిన రవిని భూమన కరుణాకర రెడ్డి అభినందించారు. కాగా, 15 ఏళ్ల కిందట భూమన కరుణాకర రెడ్డి టీటీడీ చైర్మన్‌గా కొనసాగుతున్న కాలంలో పీఆర్వోగా బాధ్యతలు చేపట్టిన తనకు...మళ్లీ భూమన కరుణాకర రెడ్డి చైర్మన్‌గా ఉన్న సమయంలో చీఫ్ పీఆర్వోగా పదోన్నతి లభించడం చాలా సంతోషంగా ఉందని రవి తెలిపారు.

## సంస్కరణలపై దిశానిర్దేశం చేసిన విసి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో సంస్కరణలపై ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు మంగళవారం విసి ఛాంబర్లో డిప్యూటీ రిజిస్ట్రార్లు, సహాయ పాలనాధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా నాలుగు విషయాలపై వారు ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. సమయపాలన, పారదర్శకత, 24 గంటల్లో ఫైళ్ల క్లియరెన్స్, పరిపూర్ణ ఈ ఫైలింగ్ వంటి అంశాలపై మాట్లాడారు. మారుతున్న ఆధునికత నేపథ్యంలో నూతన విధానాన్ని అనుసరిస్తున్న మన విశ్వవిద్యాలయాన్ని అకడమిక్, పాలనా విభాగాలు జోడు గుర్రాల్లా పయనించాలన్నారు. విశ్వవిద్యాలయంపై వస్తున్న విమర్శలను తిప్పి కొట్టేలా ప్రతి ఉద్యోగి నిబద్ధత పనిచేయాలని సూచించారు. సెక్షన్ అధిపతి తన కింద పనిచేసే ఉద్యోగుల పనితీరుపై తనకు నివేదిక ఇవ్వాలని కోరారు. ఇప్పటికే యస్వీయూలో ఈ ఫైలింగ్ విధానం ఉన్నా, దాన్ని అన్ని విభాగాలకు విస్తరించాలని తెలిపారు. ప్రతి ఫైల్ 24 గంటల్లో సంబంధించిన అధికారిని చేరి, పని పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, ఫైనాన్స్ ఆఫీసర్, డిఆర్స్, ఏ ఆర్స్ పాల్గొన్నారు.

## పులివర్తిని పరామర్శించిన జిజేయం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** తిరుపతి స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు పులివర్తి నాని ని జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు కలసి పరామర్శించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గలో ఉన్న అక్రమ ఓట్లను తొలగించాలని గత కొన్ని రోజులుగా సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించినప్పటికీ, వైసిపి ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్న అధికారులలో స్పందన లేకపోవడంతో తిరుపతి ఆర్డీఓ కార్యాలయం ఎదుట తమ పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని నిరసన తెలుపుతున్న సందర్భంలో అధికార పార్టీకి కొమ్ము కాస్తున్న పోలీసులు అక్రమ అరెస్టుకు పాల్పడడం హేయమైన చర్య అని తెలిపారు. ప్రజలు అంత గమనిస్తున్నారని ప్రజాస్వామ్యంలో పరిపాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వారు భావిస్తున్నారని 2024వ సం సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం, జన సేన పార్టీలు అధికారంలోకి రావడం ఖాయమని జోస్యం తెలిపారు.

## మహిళా వర్సిటీలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు డాక్టర్ సి ప్రిన్సిపల్ భువనేశ్వరి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిటిడి విద్యాధికారి డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి పాల్గొని విద్యార్థినులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ మనసుల్లో ఉన్న భయాలను ఈ భోగి మంటల్లో కలిపేయాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిలు భోగిమంటల చుట్టూ కోలాటాలు, నృత్యాలు చేసి, పొంగళ్ళు పెట్టి చెరకు గడ్డలతో అలంకరించి సంక్రాంతి లక్ష్మిని ముందుగా ఆహ్వానించి అందరిని అలరింప చేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ టెక్నాలజీ పేరుతో తెలుగు సాంప్రదాయాలు అంతరించిపోతున్న ఈ రోజుల్లో విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులను సాంప్రదాయ పండుగలుపై అవగాహన కల్పించేందుకు సంక్రాంతి సంబరాలను ముందస్తుగా కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అలాగే ముగ్గుల పోటీలు నిర్వహించగా విద్యార్థిలు తమ ప్రతిభను కనబరిచారు. రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి విద్యా సలహాదారు డాక్టర్ ఎల్ ఆర్ మోహన్ కుమార్ రెడ్డి, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, విశ్రాంత అధ్యాపకురాలు డాక్టర్ మీనా కుమారి, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## మళ్లీ జగనన్నే సీఎం కావాలి... మా జీడీ నెల్లూరు నియోజకవర్గానికి నారాయణస్వామి కావాలి

**- నారాయణస్వామి ముద్దు.... మహాసముద్ర కుటుంబం వద్దే వద్దు - మండలంలో 300 ఎకరాల భూ కబ్జా చేసిన మహాసముద్ర కుటుంబం..!**

**- మహాసముద్రం కుటుంబంతో వైఎస్ఆర్ పార్టీకి ఒరిగింది ఏమీ లేదు..!**

**పెనుమూరు మేజర్ న్యూస్ :** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి వర్గ నాయకులు మంగళవారం పెనుమూరులోని పులి గుండు వద్ద హరిత రెస్టారెంట్లు వైకాపా మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న 175 సీట్లు గెలవాలనే లక్ష్యంగా ఉన్నారని చెప్పారు. అయితే జీడీ నెల్లూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై అసమతి వర్గాలను, గ్రూపులో ఏర్పర్చిన, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎన్నారై జ్ఞానేందర్ రెడ్డి వర్గీలో నిన్న చేసిన ఆరోపణలను ఫలితంగా నేడు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని వారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నారాయణస్వామి పై మూడోసారి ముచ్చటగా ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పట్ల నియోజవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో సంతోషంతో సంబరాలు జరుపుకుంటున్నారని. అయితే పెనుమూరు మండలంలో పెత్తందార నాయకులు మహాసముద్రం కుటుంబీకులు పెనుమూరు మండలంలో రెడ్లంతా తమ పక్కే ఉన్నారని నారాయణస్వామి వ్యతిరేకంగా తాము పనిచేస్తామంటూ తాటాకు మాటలు మాట్లాడుతున్నారని వారు ఆరోపించారు. అనంతరం




ఏఎంసీ ఛైర్మన్ బండి కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా మండలంల మహా సముద్ర కుటుంబం పెత్తదరణ పాలనతో మండలంలో నీచ రాజకీయాలను చేపట్టారని. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి పార్టీ ప్రతిష్ట కోసం అవినీతి లేని నాయకుడిలా, ప్రజాదరణ పొందిన ఓ మహా వ్యక్తిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీచేసి అఖండ మెజార్టీతో గెలుపొందారని ఆ సమయంలో కూడా మండలంలో మహా కుటుంబ సభ్యులకే ప్రాధాన్యతీస్తూ వారు అడిగిన వారికే బీఫాంలో ఇస్తూ పార్టీని ముందుంచి తీసుకెళ్లారు. అయితే గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన యోగలం పాదయాత్రలో పెనుమూరు మండలంలోని ఓ పెత్తందారుల కుటుంబం వర్గం బినామీ పేర్లతో సుమారు 300 ఎకరాల భూమిని భూ కబ్జా చేశారని ఆరోపించడంతో ఈ విషయమై డిప్యూటీ సీఎం నారాయణస్వామి జీడి నెల్లూరు నియోజకవర్గంలో అవినీతి లేని పాలన అందిస్తూ ఉంటే ఇలాంటి పనులు చేపట్టారు అసహనం వ్యక్తం చేయడంతో డిప్యూటీ సీఎం నారాయణస్వామి పై ఈ మహాసముద్రం కుటుంబ కక్షగట్టి ఈ మాటికి ఆయనపై బురద చల్లడం గంగాధర నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న వీరిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెంటనే ఈ మహా సముద్ర కుటుంబాన్ని పార్టీ నుంచి బహిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వైకాపా నాయకులు ఎంపీటీసీలు మాజీ ఎంపీపీలు సర్పంచులు జడ్పిటిసిలు సీనియర్ నాయకులతోపాటు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్, మండల యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఆమెన్, యతీశ్వర్ నాయుడు, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి,ఎంపీటీసీ జమున,మాజీ ఎంపీటీసీకృష్ణారెడ్డి,ఎస్సీసెల్అధ్యక్షుడుదాము,మండల మహిళా అద్యక్షురాలు మీనా,నాయకులు రాజారెడ్డి,నరసింహారెడ్డి, హరికృష్ణ,కిరణ్కుమార్రెడ్డి, లక్ష్మీపతి, వాలంటీర్లు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎక్స్ ప్రెస్ హై వే 2 వ దశ పనులకు సంబంధించి రైతులకు న్యాయం చేస్తాం

**- జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీనివాసులు**



**పలమనేరు, మేజర్ న్యూస్:** చెన్నై-బెంగళూరు ఎక్స్ ప్రెస్ హై వే 2 వ దశ పనులకు సంబంధించి భూ సేకరణలో భాగంగా రైతులకు న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి. శ్రీనివాసులు తెలిపారు. మంగళ వారం పలమనేరు ఆర్ డి ఓ కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ చెన్నై-బెంగళూరు ఎక్స్ ప్రెస్ హైవే 2 వ దశ పనులకు సంబంధించి భూ సేకరణలో భాగంగా భూమి కోల్పోతున్న రైతులతో మరియు పలమనేరు ఆర్ డి ఓ, పలమనేరు, బైరెడ్డి పల్లి, వి. కోట, బంగారుపాళెం తహశీల్దార్ లతో అవార్డ్ పాస్ చేసే అంశం పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎక్స్ ప్రెస్ హైవే 2 వ దశ పనులు చేపట్టేందుకు అవార్డ్ పాస్ చేసే విషయం లో కోర్టులలో భూ తగాదాలలో ఉన్న భూములు, ఇప్పటి వరకు నష్టపరిహారం జమ కాని రైతులతో సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల పై సంబంధిత తహశీల్దార్ లతో మాట్లాడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపడతామన్నారు. పలమనేరు ఆర్ డి ఓ మనోజ్ కుమార్ రెడ్డి, పలమనేరు, బైరెడ్డిపల్లి, వి.కోట, బంగారుపాళెం తహశీల్దార్‌లు కుప్పుస్వామి, కుమారస్వామి, చిట్టిబాబు, అనిల్‌లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు అవగాహన

**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం, వరదయ్యపాలెం మండలం,పాండూరు ప్రాథమికోన్నత పాఠశాల వద్ద ఉన్న పోలింగ్ బూత్ నంబర్ 70 వద్ద ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ పై ఓటర్లకు అవగాహన కల్పించారు. వరదయ్యపాలెం ఎన్నికల అధికారి,పి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఈవీఎంలలో మోడల్ ఓటింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ సహాయకులు మల్లికార్జున, శర్మ,విలేజ్ పోలీస్ వీజేఆర్ పీటర్స్ గ్రామ ఓటర్లు వి బాబు,ఎన్ సురేష్ రెడ్డి,పోలీస్ సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిలిండర్ లీకై మంటలు వ్యాప్తి తప్పిన ప్రమాదం

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని తాటిమాకుల పాలెం లోని వాసుదేవరెడ్డి ఇంటిలో గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగి స్వల్ప నష్టం వాటిల్లిన సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. పట్టణానికి చెందిన వాసుదేవరెడ్డి భార్య మీనా కుమారి ఇంటిలో ఉండగా గ్యాస్ సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. వెంటనే ఫైర్ సిబ్బందికి తెలియజేయడంతో వారు వచ్చి మంటలను ఆర్పి అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంటిలోని చిన్న చిన్న వస్తువులు కాలిపోయినట్లు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది సురేష్ బాబు, రాజశేఖర్, ఇమ్మానుయేల్, మోహన్ బాబు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

**- డి ఈ ఓ విజయేంద్ర రావు**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కృషి చేయాలని డి ఈ ఓ విజయేంద్ర రావు తెలిపారు. మంగళ వారం స్థానిక జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు గల డి ఈ ఓ ఛాంబర్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావును రూటా జిల్లా అధ్యక్షులు మునీర్ అహ్మద్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సాలేహ్ అధ్వర్యంలో రూటా నాయకులు కలిసి డీఈవోను దుశ్యాలవతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా క్యాలెండర్ ను ఆవిష్కరించవలసిందిగా అభ్యర్థించారు. వారి అభ్యర్థన మేరకు ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రోటా క్యాలెండర్ గోడపత్రిక ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ ఉర్దూ పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని ఉపాధ్యాయులను కోరారు.ప్రతి విద్యార్థి బడిలోనే ఉండాలని, ఉపాధ్యాయల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు రబ్బానీ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎహసానుల్లా,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖలందర్ బాషా, రాష్ట్ర అదనపు కార్యదర్శి మహమ్మదుల్లాషా,రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ నూరుద్దీన్, ఇందిరమ్మ కాలనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్సర్ బాషాలి,జిల్లా కార్యదర్శి ఖాదర్ భాష, హైదర్ అలి,మొహమ్మద్ రఫీ, కలీమ్, మొహమ్మద్ గఫూర్,మొహమ్మద్ గౌస్ సోదర సంఘం ఆప్టా నాయకులు అబ్దుల్ మునాఫ్, లక్ష్మీపతి రెడ్డి, ఏపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్, జగదీష్ దితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పేదలకు వరం



**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి అన్నారు. మంగళవారం బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, జగనన్న హెల్త్ క్లినిక్ లో జగనన్న సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష హెల్త్ క్యాంపు లను ఏర్పాటు చేయడం జరుగుతున్నదన్నారు. మునుపెన్నడూ లేని విధంగా పేదలకు రూ.25 లక్షలు విలువ చేసే చికిత్సలు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా అందజేస్తున్నారని అన్నారు. అనంతరం హెల్త్ క్యాంప్ లో 349 మంది పలు వ్యాధులకు పరీక్షలు చేసుకొని, చికిత్సలు పొందారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీం ఖాన్, ఎంపీడీఓ రాజేంద్ర, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, వైఎస్సార్సీపీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోటా వెంకటరమణ, వైఎస్సార్సీపీ నాయకులు సైఫుల్లా ఖాన్, ఇజాజ్ బాషా, ముజీబ్ బాషా, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పరిశోధన స్థానంగా తిరుపతి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యా లయం నిర్వహిస్తున్న 53వ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమావేశంలో 8 మంది కంటే ఎక్కువ శాస్త్రవేత్తలు కల్గిన ఏ కేటగిరీ పరిశోధనా స్థానాలలో తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం 2023-24 సంవత్సరానికి గాను రాష్ట్రం లో ఉత్తమ పరిశోధనా స్థానంగా నిలిచి ఉపకులపతి డా.ఆర్.శారదా జయలక్ష్మి, అగ్రి మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మార్కెటింగ్ సలహాదారులు బి.బ్రహ్మానంద రెడ్డి, బోర్డు సభ్యులు, విశ్వవిద్యాలయ అధికారుల చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికెట్ అందుకున్నారు.

## ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** ఆటోను ఇసుక ట్రాక్టర్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన రొంపిచెర్ల మండలం, చిచ్చిలివారి పల్లి గ్రామపంచాయతీలోని మల్లెల క్రాస్ వద్ద మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. రంగారెడ్డిగారి పల్లెకు చెందిన వెంకటరమణారెడ్డి (50) పీలేరుకు చెందిన ఒక పాల డైరీకి పాలు వేసి తిరిగి ఇంటికి ఆటోలో వస్తుండగా మల్లెలక్రాస్ మలుపులో తలుపుల నుంచి పీలేరు వైపు పోతున్న ఇసుక ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటరమణారెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో స్థానికులు రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి శవాన్ని పంచనామా నిమిత్తం అన్నమయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## నేడు వాకర్స్ సంఘాల ప్రతినిధుల సమావేశం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలోని వాకర్స్ సంఘాల ప్రతినిధుల సమావేశం బుధవారం సాయంత్రం 5 గంటలకు కేటీ రోడ్డులోని చెంజీ ప్లాజీలోని రోటరీ క్లబ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాబోవు కాలంలో వాకర్స్ సంక్షేమానికి, సామాజిక సేవలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అంశాలపై చర్చించి కార్యాచరణ రూపొందించి ముందుకు సాగడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశాన్ని తిరుపతిలోని వివిధ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారాలు తప్పక హాజరై తగిన సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలు జైలు భరో

**అంగన్వాడీలను అరెస్టు చేసిన పోలీసులు...**

**సొంత పూచి కత్తుపై విడుదల చేసిన పోలీసులు**

**చంద్రగిరి ,మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమ్మెను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడంపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అంగన్‌వాడీలు, మున్సిపల్, సమగ్రశిక్షా ఉద్యోగులకు మద్దతుగా%ా% మంగళవారం అన్ని కార్మిక సంఘాలు జైల్‌భరోకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం చంద్రగిరిలో అంగన్వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా అంగన్వాడీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అంగన్వాడీలను అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లిన అంగన్వాడీలను సొంత పూచి కత్తుపై వారిని విడుదల చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ నాయకురాలు ప్రియదర్శిని మాట్లాడుతూ,మా సమస్యలు పరిష్కారం చేయాలని సమ్మె చేస్తుంటే చేతకాని జగన్ సర్కార్ ఎస్మా పేరుతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సంఘాల నాయకురాలు వాణిశ్రీ , నాగరాజమ్మ, సుభాషిని హరిత తరిణి కుమారి సరళ తదితరులు పాల్గొన్నారు.

## ఖాజి నయీముల్లా కు డాక్టరేట్ పట్టా

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** చిత్తూరు డివిజన్ ఖాజి నయీముల్లా జూహూరి కి మద్రాస్ విశ్వవిద్యాలయం ద్వారా పీహెచ్డి పట్టా పొందారు. సోమవారం జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదబాద్ మౌలానా ఆజాద్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ నసీముద్దీన్ చేతుల మీదుగా పొందారు.డాక్టర్ అమానుల్లా పర్యవేక్షణలో తత్వశాస్త్రంలో పీహెచ్డీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఖాజి సయ్యిద్ కమానుల్లా జూహూరి జునైది , రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మునీర్ అహ్మద్, అంజుమన్ కమిటీ సభ్యులు ఘని, రషీద్,అబ్దుల్ గఫర్ సాహెబ్,ముక్తార్, ఆన్సర్,సర్దార్ అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే కృషితో స్వర్ణముఖి నది దశ తిరగనుంది

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిలో 56.625 కోట్లు వ్యయంతో నిర్మాణం కానున్న బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి పనులకు సంబంధించి .కేంద్ర జలవనరుల శాఖకు సంబంధించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ 14 మంది ఎంపీలతో కలిసి శ్రీకాళహస్తిలో పర్యటించారు. వారినీ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు స్వాగతం పలికారు. శ్రీకాళహస్తి ఇరిగేషన్ కార్యాలయం వద్ద స్వర్ణముఖి నదిలో బ్యారేజ్ నిర్మాణానికి కావాల్సిన పనులను స్వర్ణముఖి నదిపై ఇరువైపులా ఉన్న కరకట్టను పరిశీలించారు. అక్కడి నుంచి చెంబేడు కాలువ పరీవాహకప్రాంతాన్ని పరిశీలించి, స్థానిక ఇరిగేషన్ అధికారులుతో పలు అంశాలపై చర్చించారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ వాటర్ సోర్సెస్ చైర్మన్ సావాబాయ్ పటేల్



మాట్లాడుతూ కేంద్రం నుంచి 14 మంది ఎంపీలుతో తిరుపతి జిల్లాలో నూతనంగా నిర్మితమవుతున్న డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించడానికి వచ్చామని అదేవిధంగా స్వర్ణముఖి నదిలో నిర్మితమవుతున్న డ్యాంమ్ నిర్మాణంలో ఎదురయ్యే సాంకేతికపరమైన అంశాలను అధ్యయనం చేశామన్నారు. త్వరలోనే ఇక్కడ డ్యాం నిర్మాణం జరిగే విధంగా కార్యాచరణ చేపడతామని తెలియజేశారు. పవిత్ర రెడ్డి మాట్లాడుతూ. స్వర్ణముఖి నదిలో డ్యాం నిర్మాణం చేపడతామని చెప్పారు ఈ నిర్మాణం మరో 15 నెలలో పూర్తి అవుతుందని. ఈ డ్యాం నిర్మాణం పూర్తి కావడంతో స్వర్ణముఖి నది పూర్వవైభవంతో కళకళలాడుతుందని, డ్యాం నిర్మాణంతో,ఈ నదిలో నీరు ఉండడం వల్ల దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు పవిత్ర నదిలో స్నానమాచరించడానికి వీలుగా ఉంటుందని, శ్రీకాళహస్తి కి కొత్త శోభ వస్తుందని డ్యాం నిర్మాణం దీంతో చెంబేడు కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాలు, జిల్లాలోని పెళ్లకూరు మండల పరిధిలోని 10,200 ఎకరాలకు అదనంగా సాగునీటిని అందించే అవకాశం కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ సుమతి, పసల క్రిష్ణయ్య మాధవి, సుధాకర్, భారతి తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులను కాలరాస్తున్నారు

**టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యంలో పౌరులకు ఉన్న ప్రాథమిక హక్కులను అధికార పార్టీ నాయకుల మెప్పు పొందడం కోసం పోలీసులు కాలరాస్తున్నారని రక్షకులే భక్షకులుగా మారి ప్రజలను, ప్రతిపక్ష నాయకులను వేధిస్తున్నారని టిడిపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతిలోని స్థానిక స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కోదండ యాదవ్ మాట్లాడుతూ సోమవారం తిరుపతి ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట చంద్రగిరి నియోజకవర్గంలో బినామీ ఓటర్లను అధికారులు తొలగించలేదని తిరుపతి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పులివర్తి నాని దీక్షను పోలీసులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా పౌర హక్కులను కాలరాస్తూ బలవంతంగా దీక్షను భగ్నం చేయుటకు పూనుకున్న సందర్భంలో పులివర్తి నాని పోలీసులతో మాట్లాడుతూ శాంతియుతంగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నన్ను ఎందుకు బలవంతంగా ఖాళీ చేస్తున్నారు. తీసుకెళ్లామన్నారు. కానీ ఇంతవరకు దొంగ ఓట్లను తొలగించిన దాఖలాలు అయితే తమకు తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సూర సుధాకర్ రెడ్డి, ఊకా విజయ్ కుమార్, ఆర్ సీ మునికృష్ణ, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్ యాదవ్, జేబీ శ్రీనివాస్, ఒట్టి కుంట చిన్నబాబు నైనార్ మహేష్ యాదవ్, టి ఎన్ టి యు సి జయరామిరెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, కంకణాల రజనీకాంత్ నాయుడు బ్యాంకు శాంతమ్మ, రుద్రకోటి సదాశివం,కారాటే చంద్ర, ఊట్ల సురేంద్ర నాయుడు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో దొంగ ఓట్లతోనే గెలవాలని చూస్తున్న వైసిపి

**నగరపాలక సంస్థ కార్యాలయం ముందు టిడిపి శ్రేణుల నిరసన**

**తిరుపతి, మేజర్ న్యూస్ :** తిరుపతి నియోజకవర్గంలో వేలాదిగా దొంగ ఓట్లను నమోదు చేసి అధికార వైసిపి నాయకులు గెలవాలని చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తెలిపారు. టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు



మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ముందు తిరుపతి నియోజకవర్గంలో నమోదు చేసిన దొంగ ఓట్లను తొలగించాలంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో సుగుణమ్మ మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు తొలగించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో ప్రతి పలుమార్లు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. దొంగ ఓటర్లు నమోదు చేసిన వారిని వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారులు తిరుపతి నియోజకవర్గాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించి ప్రతి ఓటరుతో ఆధార్ కార్డును అనుసం దించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం మీద తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలలో భారీ ఎత్తున దొంగ ఓట్లు నమోదు చేసిన విషయం మేము జిల్లా ఎన్నికల అధికారైన కలెక్టర్ దృష్టికి పలుమార్లు

## నూతన ఔషధాల ఆవిష్కరణకు విస్తృత పరిశోధనలు జరగాలి

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:**

నూతన ఔషధాల ఆవిష్కరణకు విస్తృత స్థాయిలో పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం జువాలజీ ప్రొఫెసర్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. రామచంద్రాపురం మండలంలోని వెంకట్రామాపురంలో ఉన్న సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నందు సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల మరియు అసోసియేషన్ ఆఫ్ ఫార్మసిటికల్ టీచర్స్ ఇండియా సంయుక్తంగా "ఎమర్జింగ్ ఇన్నోవేటివ్ ట్రెండ్ మరియు చాలెంజస్ ఇన్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్" అనే అంశాలపైన రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో శాస్త్రానికి కూడా అంతుబట్టని జబ్బులు వస్తున్నాయని, వీటిని నయం చేయటానికి ఎప్పటికప్పుడు నూతన ఔషధాలు తయారీ అవసరమవుతున్నదని తెలిపారు. వివిధ జబ్బులకు కచ్చితంగా పనిచేసే మందులను కనిపెట్టడానికి అంత లోతుగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహారాష్ట్ర సందీప్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్ తుళ్లూరు మాట్లాడుతూ ప్రస్తుత మందులు ఏదైనా జబ్బుకు వేసుకుంటే అవి ఇతర అవయవాల పైన కూడా ప్రభావం చూపుతున్నాయని చెప్పారు. అయితే టార్గెట్ డ్రగ్ కేవలం దేనికైతే వాడతామో దానికి మాత్రమే పనిచేస్తుందని వివరించారు. సెం హిల్స్ ఫార్మసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచ ఔషధాల హబుగా మారనున్నదని తెలిపారు. ఇలాంటి సదస్సులతో పలు రకాల ఔషధాల పరిశోధన పనితీరు వంటి విషయాలను తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఔషధాల తయారీలో తీసుకోవలసిన జాగ్రత్తలు ,పాటించవలసిన ప్రక్రియ తెలియజేశారు. ఔషధాల ప్రాముఖ్యత ,పనితీరుపైన అవగాహన పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వాతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో టెక్నాలజీ రానున్న రోజుల్లో ప్రముఖ పాత్ర పోషించగలదని చెప్పారు. వైద్య రంగంలో ఫార్మసీ రంగం ఎంతో కీలకమని వివరించారు. పలు పరిశోధన పత్రాలను విడుదల చేశారు. అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రావణ కుమార్, కళాశాలల అధ్యాపకులు ,వివిధ కళాశాలల ఫార్మసి విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## పులివర్తి నాని త్వరగా కోలుకోవాలి

**: జలకంటేశ్వరునికి తెలుగుతమ్ముళ్ల పూజలు**



**రామచంద్రాపురం , మేజర్ న్యూస్:** చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అస్వస్థత నుంచి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి వచ్చే విధంగా జలకంతేశ్వర స్వామి కరుణ చూపాలని రామచంద్రాపురం మండల తెలుగు తమ్ముళ్లు ప్రత్యేక పూజలు చేశారు. రాయల చెరువు కట్ట దిగువన ఉన్న భవానీ శంకర ఆలయంలో దేవతామూర్తులకు ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులుమర్తి నాని గెలుపు చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధికి మలుపని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఓ దుర్మార్గుడి చేతిలో చంద్రగిరి నియోజకవర్గ పూర్తిగా వెనుకబడి పోయిందని తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం కూని కాబడిందని ఈ అరాచకాన్నుంచి పరమశివుడే కాపాడాలని ప్రార్థనలు చేస్తున్నామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సీనియర్ నాయకుడు చేకూరి జనార్ధన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి ఈతముక్కల ఉమాపతి నాయుడు ,జయచంద్ర నాయుడు, గిరి నాయుడు, కొట్టే ధనంజయ రెడ్డి, మధుసూదన్ రెడ్డి,లోకానాం యాదవ్,సోము రాయల్,సాలూరు కోటీశ్వర రెడ్డి,రాజమాణిక్యం నాయుడు,తాగునీరు మధు, రామాపురం రవి,కిరణ్, రామిరెడ్డి, రాజేష్, గిరిధర్ రెడ్డి, మాదవయ్య, లెక్కల సురేంద్ర,శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.